నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
మంగళవారం 8-4-2025
పేజీలు: 20

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ



- పెదపాడు గ్రామంలో గిరిజనాభివృద్ధికి శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం పవన్
- రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి
- ఆరు నెలల్లో 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ



(విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి)
గిరిజన గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగూడ మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్లతో పాటు పాఠశాలలు, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంతో గిరిజన గ్రామాలకు మహర్ధశ పట్టనుంది. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా చాపరాయి నుంచి పెదపాడు వరకు 2.2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

### 12 సమస్యలు.. ఆరు నెలల గడువు

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం పెదపాడు గ్రామస్తులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖాముఖీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన శ్రీమతి పాంగి మాధురి (మ్యాగీ) అనే మహిళ సౌకర్యాలు లేక తాము పడుతున్న ఇబ్బందులు గ్రామస్తుల తరఫున శ్రీ పవన్ కళ్యాణ్ కు తెలియజేస్తూ అర్జీ సమర్పించారు. గ్రామానికి ప్రధాన సమస్య అయిన రహదారి నిర్మాణంతోపాటు చాపరాయి గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో గడ్డ పొంగితే రెండు, మూడు వారాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయని వాపోయారు. వాటితోపాటు తాగు నీరు, పాఠశాల భవనం నిర్మాణం, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణంతో పాటు లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, సెల్ టవర్ నిర్మించాలంటూ వినతిపత్రం సమర్పించారు. (తరువాయి 2వ పేజీలో)




# జీవీఎంసీలో డెత్ సర్టిఫికెట్‌కు రూ. అర లక్ష డిమాండ్

- మృతుడు ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ అన్నా కనికరం లేదు
- రూ. 20 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ
- జోన్ 4 అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇద్దరు అరెస్టు..పరారైన అధికారులు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ నాగేశ్వరరావు



విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్‌న్యూస్ : జీవీఎంసీ జోన్ 4 కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఈ దాడిలో రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరు ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. వారి నుంచి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ పలు ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ జీవీఎంసీ అధికారులు ముందుగానే అక్కడి నుంచి పరార్ అయ్యారు. ఏసీబీ డీఎస్పీ బీవీఎస్ నాగేశ్వరరావు అందించిన వివరాలిలా ఉన్నాయి. వాల్తేరు రైల్వేకి చెందిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)కు చెందిన ఓ కానిస్టేబుల్ ఈ ఏడాది జనవరి 1వ తేదీన మృతి చెందారు. దీనికి సంబంధించిన డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయాలంటూ జ్ఞానాపురంలోని జోన్ 4 కార్యాలయంలోని సంబంధిత సెక్షన్‌లో కుటుంబీకులు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు రెండు మాసాలుగా ఆ కుటుంబీకులను నిత్యం తిప్పించుకుంటున్నారు. త్వరగా చేసేస్తే ఎంతో కొంత ఇచ్చుకుంటామంటూ చెప్పడంతో రూ. 50 వేలు కావాలని డిమాండ్ చేశారు. అంత మొత్తం ఇచ్చుకోలేమంటే (తరువాయి 2వ పేజీలో)

హార్ధిక శుభాకాంక్షలు



మా మిత్రులు, శ్రేయోభిలాషి యిరదల అశోక్ కుమార్ గారు
క్రెడయ్ - విశాఖపట్నం ప్రెసిడెంట్ గాఎన్నికైన శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
Royal Vizag Cultural Society

| | | |
|---|---|---|
| గోకరకొండ శ్రీకాంత్ | బొరుసు వెదుళ్ళ మెహర్‌కుమార్ | పెద్దిశెట్టి ఉషశ్రీ |
| బొరుసు శ్రీనివాస ప్రభు | కోలా నరేంద్రకుమార్ | అన్నంనేడి రమేష్‌బాబు |
| బుద్ధాల సత్య కృష్ణ మోహన్ | బడా రమేష్ బాబు | మడగల త్రినాధరావు |
| పసుపులేటి మధుసూదనరావు | మేడిది రాజశేఖర్ | మోకా నాని |

సుందరనీడి మాధవస్వామి

## ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీసీతారామచంద్ర స్వామి సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం అర్చకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించిన మరుసటి రోజు దేవస్థానంలో స్వామి వారికి సామ్రాజ్య పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. పట్టాభిషేకంలో భాగంగా వేకువ జామున 5 గంటల నుంచి స్వామి వారికి ఆరాధన, బాలభోగం, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థగోష్టి తదితర కార్యక్రమాలను అర్చకులు చేపట్టారు. 9 గంటలకు యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా జరిపించారు. 10 గంటలకు కన్నుల పండువగా రామచంద్ర ప్రభువుకు పట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఋత్విక్కులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. 11.30 గంటలకు రాజభోగం నివేదన, మంగశాసనం జరిపించారు. సోమవారం నాటితో దేవస్థానంలో కల్యాణ వసంతోత్సవాలు ముగిశాయి. ఆలయ ఈఓ వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకులు సాయిరామాచార్యులు, మల్లికార్జున శర్మ, నరసింహాచార్యులు, కిరణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి



**బొబ్బిలి, ఏప్రిల్ 07: మేజర్ న్యూస్:** ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ పెద్దలు రాష్ట్రంలో ఉన్నటువంటి 1 లక్ష 65 వేలమంది వాలంటీర్లకు ప్రస్తుతం ఇస్తున్న5000 వేతనాన్ని పదివేల రూపాయలు గౌరవ వేతనంగా ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని వెంటనే జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూటిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లందరికి న్యాయం చేస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు నమ్మి రాష్ట్రంలో 1 లక్షా 65 వేల మంది రాజీనామాలు చేయకుండా ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురు చూస్తున్న వాలంటీర్లుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. 5000 రూపాయలు జీతం పదివేల రూపాయలకు పెంచుతామని కూటమి నేతలు చెప్పడంతో ఎంతో ఆశపడి కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజారిటీని ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాలంటీర్లను ప్రభుత్వం నిర్వీర్యం చేయడం వలన వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఎటువంటి జీవనోపాధి లేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థపై రాజకీయాలు పక్కన పెట్టి వారికి సాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి తులసీరామ్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## అడవితల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పెదపాడు గ్రామస్తులు కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కోరిన 12 అభివృద్ధి కార్యక్రమాలను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించి నట్టు స్పష్టం చేశారు. ఓట్లు వేసినా వేయకపోయినా గిరిజనులకు అండగా నిలబడడం మన బాధ్యత అని అడగగానే నిధులు విడుదల చేశారు. పోరాట యాత్ర సమయంలో కురిడి గ్రామానికి కాలినడకన వెళ్లడం వల్ల గిరిజనులు పడుతున్న కష్టం తెలిసిందని.. అప్పుడే గిరిజన గ్రామాల అభివృద్ధికి నా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు పెదపాడుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు స్థానిక గిరిజనులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గ్రామ శివారుకి ఎదురువచ్చిన గిరిజన మహిళలు మా కష్టాలు తీర్చే మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు అంటూ గిరిజన తెగకు చెందిన కోది భాషలో పాటలు పాడుతూ.. హారతులతో స్వాగతం పలికారు. ప్రకృతి ఒడి నుంచి సేకరించిన పూలతో దండలు చేసి ఆయనకు వేశారు. గ్రామ శివారు నుంచి పెదపాడు మహిళలు సంప్రదాయ థింసా నృత్యంతో గ్రామంలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ వారితో పాటు కాలనడకన పెదపాడుకు చేరుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామ పర్యటనలో భాగంగా గిరిపుత్రులు తమ ప్రాంతంలో సేంద్రీయ పద్ధతిలో పండించే గిరిజన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. చింతపండు, పనస, అడ్డకాయ పిక్కలు, శనగకాయలు, చేమగడ్డలు, జీడి పిక్కలతో పాటు చిరు, కాఫీ గింజలను పరిశీలించారు.

పెదపాడు గ్రామ పర్యటనలో భాగంగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులతో ముచ్చటించి వారికి పుస్తకాలు, స్వీట్లు పంచారు. మినీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు, రాగిపిండి, వేరుశనగ చిక్కీ, బాలామృతం, ఎండు ఖర్జూరంతో కూడిన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలసి మొక్కలు నాటారు. ప్రజా పోరాటయాత్ర సమయంలో తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తు పెట్టుకుని మరీ సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని కురిడి గ్రామస్తులు కలిసి.. ధన్యవాదాలు తెలియజేశారు. పోరాట యాత్రలో శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చిన గిరిజన మహిళ శ్రీమతి రాములమ్మను చూడగానే గుర్తుపట్టి ఆప్యాయంగా పలుకరించి హత్తుకున్నారు. ఇన్నేళ్లు గడచినా తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా పలుకరించడంతో కురిడీ గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు. పోరాట యాత్ర సమయంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటున్న చిట్టిబాబు అనే యువకుడు శ్రీ పవన్ కళ్యాణ్ ని కలవగా తన వంతు ప్రోత్సాహం అందించారు. సోమవారం పెదపాడు గ్రామంలో చిట్టిబాబు పవన్ కళ్యాణ్ ని కలిసి ఇటీవల థాయ్ ల్యాండ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తానుసాధించిన విజయాలను ఆయనకు వివరించారు. పెదపాడు నుంచి తిరుగు ప్రయాణంలో పోతంగి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ ని కలిసి సమస్యలపై అర్జీ ఇచ్చారు. చంపపట్టి గెడ్డ మీద ఉన్న బ్రిడ్జి హుదూద్ తుపాన్ సమయంలో ధ్వంసం అయ్యిందని, ఇప్పటి వరకు పునర్నిర్మాణం చేపట్టలేదని చెప్పారు. గెడ్డ పొంగినప్పుడు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, గర్భిణులు, అనారోగ్య పీడితులను అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులతో పాటు చాపరాయిలో నడుస్తూ ఆయా గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### అడ్డాకుల టోపీ ధరించి.. కోది భాషలో ప్రసంగించి...

గిరిజన గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆద్యంతం అడవి బిడ్డలతో మమేకం అయ్యారు. గిరిజన సంప్రదాయ కోదీ భాషలో పెదపాడు గ్రామస్తులు స్వాగత సత్కారాలు చేయగా, శ్రీ పవన్ కళ్యాణ్ కూడా కోదీ భాష తెలుసుకుని.. అదే భాషలో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్య పరిచారు. కోదీ భాషలోనే పెదపాడు, కురిడీ గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కోదీ భాషలోనే వారు తన ఎదుట ఉంచిన 12 సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు మండుటెండలో తనకు స్వాగతం పలికేందుకు వచ్చి.. తనతోపాటు నడిచిన అలసిన గిరిజన మహిళలకు వాహన శ్రేణి నుంచి తాగునీటి సీసాలు తెప్పించి స్వయంగా అందజేశారు. పెదపాడుకు చెందిన గిరిజనుడు అడ్డాకులతో స్వయంగా కుట్టిన టోపీని పవన్ కళ్యాణ్ కి అలంకరించారు. ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన తీరుని పరిశీలించారు. త్వరలో నూతన పాఠశాల నిర్మిస్తానని హామీ ఇచ్చి వారికి తమాషా పిట్టకథల పుస్తకాలు, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బాలా నాయక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్ను దొర, జనసేన నాయకులు శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీ చెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో డెత్ సర్టిఫికెట్‌కు రూ. అర లక్ష డిమాండ్

రూ. 10 వేలు డిస్కౌంట్ ఇచ్చి రూ. 40 వేలు తెచ్చేయాలని అవుట్ సోర్సింగ్ సూపర్ వైజర్ ఉద్యోగి వెంకట రమణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్‌లు స్పష్టం చేయడంతో ఏమీ చేయలేక మృతుని కుమారుడు భానూ ప్రకాష్ ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ ఇచ్చిన డైరెక్షన్ మేరకు రూ. 20 వేలు ముందుగా చెల్లిస్తామంటూ చెప్పడంతో ఆ మొత్తాన్ని డేటా ఎంట్రీ ఆపరేటర్ చంద్రశేఖర్ , అవుట్ సోర్సింగ్ సూపర్వైజర్ వెంకటరమణలు తమ కార్యాలయంలో తీసుకున్నారు. ఆ వెంటనే ఏసీబీ అధికారులు రంగ ప్రవేశం చేసి ఆ ఇద్దరు ఉద్యోగులను అరెస్టు చేసి సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జీవిఎంసీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో డీఎస్పీలు బీవీఎస్ నాగేశ్వరరావు, రమ్య, ఇన్‌స్పెక్టర్లు కృష్ణ కిషోర్, వెంకటరావు, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని కళ్యాణం చూదము రారండి..!

**సింహాచలం, మేజర్‌న్యూస్ ఏప్రిల్ 7:** సింహాచల క్షేత్రం కళ్యాణ కాంతులతో కళకళలాడుతోంది. బ్రహ్మాది దేవతలు ఇంద్రాది దిక్పాలకులతో సింహాచలం తరలివచ్చి చైత్రశుద్ధ ఏలాదశి పర్వదినాన వరాహ నరసింహుడి కళ్యాణం జరిపించినట్టు క్షేత్ర మహాత్మ్యం స్పష్టం చేస్తోంది. సాక్ష్యాత్తు బ్రహ్మదేవుడే కల్యాణోత్సవం జరిపించడం వలన వీటినే బ్రహ్మోత్సవంగా కూడా పిలుస్తారు. ఆనాటి నుండి స్వామివారి కల్యాణోత్సవం జరిపించడం సంప్రదాయంగా వస్తోంది. ప్రతియేటా చైత్ర శుద్ధ దశమి నాడు అంకురార్పణతో ఉత్సవాలను ప్రారంభించడం ఆచారంగా కొనసాగుతోంది. ఈనేపథ్యంలో సోమవారం రాత్రి 7 గంటలకు ఆలయంలో పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, ఋత్విక్కువరణం, ఉత్సవాంగీకారం మృత్స్యంగ్రహణం, అంకురార్పణతో వైదిక పెద్దలు కళ్యాణోత్సవాలకు శ్రీకారం చుడతారు. ఏకాదశి నాడు ఉదయం విశేష హెమాలు, మధ్యాహ్నం కొట్నాల ఉత్సవం, గ్రామ బలిహరణం, కల్యాణానికి సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణం జరిపిస్తారు. సాయంత్రం ఎదుర్కోలు, రాత్రి 8 గంటల తరువాత గంగపుత్రుల్కైన జాలర్ల నిర్దేశకత్వంలో రథోత్సవం ప్రారంభమవుతుంది. రాత్రి పదిన్నర గంటలకు కళ్యాణం ప్రారంభమవుతుంది. 9వ తేదీ బుధవారం ఉదయం. విశేష హెరీమాలు, సాయంత్రం శేష వాహనం పై తిరువీధి వేదుక నిర్వహిస్తారు. 10 వ తేదీ ఉదయం వైదిక సదస్యం, సాయంత్రం పండిత సదస్సు అనంతరం సర్వజన మనోరంజని వాహనంలో తిరువీధి జరిపిస్తారు. 11 వ తేదీన సాయంత్రం సూర్యప్రభ వాహనంలో తిరువీధి జరుగుతుంది. 12 వ తేదీ ఉదయం పూర్ణాహుతి, మంగళా శాసనం, చూర్ణోత్సవం, వసంతోత్సవం, అవబృదోత్సవాలు జరిపిస్తారు. రాత్రి మృగయోత్సవం (దొంగల దోపు) అశ్వవాహనంలో తిరువీధి వేడుక, ధ్వజావరోహణం,సంవాదసేవ నిర్వహిస్తారు. 13 వ తేదీ ఆఖరు రోజున వినోదోత్సవం (ఉంగరం సేవ), రాత్రి శ్రీ పుష్పయాగం ద్వాదశ ఆరాధనలు, సప్తావరణం, దర్పణ సేవ, సంవాద సేవలు విశేషంగా జరిపిస్తారు. పాంచాహ్నిక దీక్షతో జరిగే సింహాద్రి అప్పన్న కల్యాణోత్సవాల కోసం ఈఓ కె.సుబ్బారావు నేతృత్వంలో దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తల కుటుంబానికి, ప్రభుత్వ పెద్దలకు అధికారులే స్వయంగా వెళ్ళి ఆహ్వానం పలికారు. ఏడాది కళ్యాణ వేదిక తకూడా మార్పుచేయడంతో ఏర్పాట్ల పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కళ్యాణానికి ముందు స్వామివారి రథోత్సవం జరగనుంది. ఈమేరకు అన్ని హంగులు పూర్తి చేసుకుని సోమవారం రథాన్ని సిద్ధం చేశారు. గంగపుత్రుల్కైన జాలర్ల పెద్ద కుటుంబంతో పచ్చి రథానికి పూజలు చేసారు. చక్రాలకు పసుపు, కుంకుమలురాసి, ప్రసాదాన్ని ఆరగింపు చేసి, గుమ్మడికాయ దిష్టి తీసారు. ఈఓ కె.సుబ్బారావు, వైదిక పెద్దలు, ఈఈ శ్రీనివాసరాజు టెంకాయలు కొట్టగా రథాన్ని లాగారు. భక్తుల గోవిందనామస్మరణ చేస్తుం దగా రథాన్ని మహాద్వారం ఎదురుగా తీసుకు వచ్చి మరో మారు హారతిచ్చి సిద్ధం చేశారు.

### అందరి సమన్వయంతో ఉత్సవం: ఈఓ సుబ్బారావు

అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం ఈఓ కె. సుబ్బారావు అన్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖల సహకారం కోరామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నీడ, నీరు, వైద్య సదుపాయం అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. రథోత్సవం ఇబ్బందులు కలుగకుండా అధికారులు, వైదికులు సూచనలు తీసుకున్నామని చెప్పారు. భక్తులకు రవాణా సౌకర్యం లో భాగంగా కళ్యాణం అనంతరం కూడా బస్సులను సింహగిరింపై అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఈఓ వెల్లడిరచారు. కాగా విద్యుత్ దీప అలంకరణలతో సింహగిరి శోభిల్లుతోంది.




# నర్సీపట్నం పురపాలక సంఘమును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న స్పీకర్ సతీమణి పద్మావతి

## "పట్టణంలో 12 వర్కులకు శంకుస్థాపన చేసిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

## 8 నెలల్లో "అయ్యన్న చొరవతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పట్టణం



నర్సీపట్నం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గచ్చపు వీధి 26వ వార్డులో ఒక వర్కు, పీనారిపాలెం 1వ వార్డు, బీసీ కాలనీ 2వ వార్డులో 8 వర్కులు, 28వ వార్డులో 3 వర్కులు కలిపి మొత్తం 12 వర్కులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సతీమణి చింతకాయల పద్మావతి గారు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులో మహిళలు హారతులతో వీధి వీధికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన చింతకాయల విజయ్ గారు %-% "గత పాలకులు పట్టించుకోని 28వ వార్డు వరకు అభివృద్ధి స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. గతంలో పాలకులు మట్టి రోడ్లే మిగిల్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే 28వ వార్డుకి 1.8 కోటి రూపాయలు, ఒకటి రెండు వార్డులకు రూ.1.50 కోట్లతో 8 వర్కులకు, శంకుస్థాపన చేయగలిగాం అని అన్నారు. మట్టిరోడ్లకు బదులుగా అన్ని సిసి రోడ్లు మరియు డ్రైన్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం," అని అన్నారు. అలాగే నర్సీపట్నం మొత్తం మట్టిరోడ్డు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం అని అన్నారు. రూ.4.50 కోట్లతో పెద్ద చెరువును హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నాం. టౌన్ మొత్తానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి, పోలవరం తో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది," అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీని పట్టించుకోలేదు. ప్రజలు వివరించిన సమస్యలను పట్టించుకోకుండా విస్మరించారు అని అన్నారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు," అని చెప్పారు. చింతకాయల పద్మావతి గారు మాట్లాడుతూ 26వ వార్డు కౌన్సిలర్‌గా గత నాలుగేళ్లలో వీధి లైట్ వేసే స్థితి లేకపోయింది. స్వంత నిధులతో కొంత అభివృద్ధి చేశాం. చివరకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సహకారంతో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. మిగిలిన అన్ని పనులు మూడు నెలల్లో పూర్తవుతాయి," అని స్పష్టం చేశారు. వారు ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం గదిని మెరుగుపరిచే విషయాన్ని కమిటీ సమావేశంలో ప్రస్తావించినున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మిగిలిన అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని పథకం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో 8 నెలల్లో రూ.20 కోట్ల మేరకు పలు పనులు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని పద్మవతి తెలిపారు. స్పీకర్ సతీమణి పద్మావతి మాటిస్తే తిరుగులేదని కార్యకర్తలు అభిమానులు హారతులు పట్టి కొనియాడారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, ఒకటో వార్డ్ కౌన్సిలర్ లాలం వరహాలమ్మ, రెండవ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ లాలం మురళీకృష్ణ, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మాడుగుల ఉప సర్పంచ్ గా జవ్వాది వరహాలు ప్రమాణ స్వీకారం



వి మాడుగుల మేజర్ న్యూస్. మాడుగుల ఉప సర్పంచ్ కి ఇటీవల ఎలక్షన్ జరగా అందులో పంచాయతీ బోర్డు వార్డ్ నెంబర్ లందరూ వరహాల ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈరోజు వరహాలు పంచాయతీ పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు ఈ ప్రమాణ స్వీకార చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం జ డ్పిటిసి కిముడు రమణమ్మ హాజరయ్యారు ఎంపీపీ రాజారాం మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మేజర్ పంచాయతీ వి మాడుగుల కి 16 వ వార్డు మెంబరగా భారీ మెజార్టీ తో గెలిచి చిన్న వయసులోనే రాజకీయాలకు వచ్చి అంచు అంచులు గా ఎదిగిన నేడు ఉప సర్పంచ్ గా ప్రమాణ ప్రమాణ స్వీకారం చేస్తున్న వరహాలునీ ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మరి అంత ఉన్న త స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు అందరిలో కలుపు పోయే మంచి గుణం ఉన్న వ్యక్తి అని పాలక మండల సభ్యులందరూ వరహాల ని అభినందించారు వరహాలు మాట్లాడుతూ నాపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అని నాపై ఉన్న నమ్మకం వమ్ము చేయకుండా ప్రజాసేవ కే నా జీవితం అంకితం చేస్తానని ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని మాడుగుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లుఅధికారులు నాయకులు ప్రమాణ స్వీకారానికి పాల్గొన్నారు

# ఏ.ఎల్.పురంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

గొలుగొండ ఏప్రిల్7 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం ఏఎల్. పురంలో సోమవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంరతం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చందక గౌరీనాయుడు మాట్లాడుతూ దేశంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ అంచలంచెలుగా అవతరించిందన్నారు. ప్రధాని మోదీ నిరంతరం దేశ రక్షణ, దేశ సౌభాగ్యం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు చిక్కిరెడ్డి రామదాసు, నెల్లూరి సాంబశివ, ఉపాధ్యక్షులు అంకంరెడ్డి దుర్గాప్రసాద్,యక్కల నాగేశ్వరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి రమణ యాదవ్, కోశాధికారి కొల్లి దుర్గాప్రసాద్,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ఆర్డినెన్స్ తీసుకురావాలి

డుంబ్రిగుడ, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:-

ఏజెన్సీ అభ్యర్థులతో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ఆర్డినెన్స్ తీసుకురావాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పి బాలదేవ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వంద శాతం రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 3ను రద్దు చేయడం వల్ల గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాల్లో కోల్పోతున్నారని చెప్పారు. జీఓ నెంబర్ 3 పునరుద్ధరణకు అసెంబ్లీలో ఇప్పటికి ఇటువంటి చర్చ జరపలేదని, తక్షణమే జిఓ నెంబర్ 3 ను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఏకలవ్య గురుకులం పాఠశాలల్లో ,కళాశాలలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న ఆదివాసి సెక్యూరిటీ గార్డులకు 2025 ఏప్రిల్ నుంచి రెవెన్యూవల్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.మాతృభాష విద్యా వాలంటీర్లకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని వినతి:-ఏజెన్సీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆదివాసి మాతృభాషా విద్యా వాలంటీర్లకు మినిమం టైం స్కేల్ చెల్లించి, 2025 -26 విద్యా సంవత్సరంలో రేవేన్యువల్ చేయాలని కోరుతూ పవన్ కళ్యాణ్ కు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి చిట్టిబాబు, జిల్లా నాయకులు పి కుమారి వినతి పత్రం అందజేశారు. సమాన పనికి వాన వేతనం చెల్లించి ఒడిస్సా ప్రభుత్వం మాదిరిగా ఇక్కడ కూడా మాతృభాష విద్యా వాలంటీర్లకు రెగ్యులర్ చేయాలని వినతి పత్రం అందజేసినట్లు వారు చెప్పారు.

## టిడిపి నేత రుతుల శేషు కుమార్ కు స్పీకర్ అయ్యన్న ఘన నివాళులు



నర్సీపట్నం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:

టిడిపి సీనియర్ నేత, స్వర్గీయ రుత్తల శేషు కుమార్ పెద్దకర్మ కార్యక్రమం సోమవారం మాకవరపాలెంలోని వారి స్వగృహంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవ స్పీకర్ చింతకల అయ్యన్నపాత్రుడు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వర్గీయ రుత్తల శేషు కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లంపల్లి శిరీష అల్లంపల్లి వెంకట రమణ మరియు నియోజకవర్గం టిడిపి నాయకులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు.

## స్పీకర్ అయ్యన్న 10 లక్షలు నిధులతో సర్పంచ్ గోపాలకృష్ణ శంకుస్థాపన



గొలుగొండ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ గొలుగొండ మండలంలో చో ద్యం గ్రామపంచాయతీలో గల స్మ శా న వాటికకు నిర్మాణమునకు స్పీక ర్ అయ్యన్నపాత్రుడు 10 లక్షలు నిధుల తో సోమవారం నాడు సర్పంచ్ ఆదపు రెడ్డి గోపాలకృష్ణ ఆధ్వ ర్యంలో స్మశాన వాటికి భూమి పూజా నిర్వహించారు సర్పంచ్ గోపాలకృష్ణ మాట్లాడుతూ స్మశానవాటికి నిర్మాణానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు 10 లక్షలు మన గ్రామానికి నిధులు మంజూరు చేయడంతో ఈ పనులకు శ్రీకారం చుట్టామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు దేవాడ శేషు వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆడిగేర్ల స్వామి నాయుడు సీనియర్ నాయకులు ధర్మరాజు మాకిరెడ్డి చెన్నారెడ్డి మాజీ బీసీ సెల్ రాష్ట్ర డైరెక్టర్ బందుల రాజు బాబు పంచాయతీ కార్యదర్శి సాధనాల అప్పారావు తదిరులు పాల్గొన్నారు

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపడమే పిజిఆర్ఎస్ ధ్యేయం

### వినతులను స్వీకరించిన మంత్రి కొండపల్లి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్:** ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ , ఎన్.ఆర్.ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ప్రజా వినతుల పరిష్కార వేదిక-పిజిఆర్ఎస్ లో పాల్గొని మంత్రి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం మీడియా తో మంత్రి మాట్లాడుతూ సక్రమమైన పాలననందించాలనే ఉద్దేశ్యం తోనే ప్రజా ప్రతినిధులు కూడా పిజిఆర్ఎస్ లో పాల్గొని వినతులను పరిశీలించాలని, పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే పిజిఆర్ఎస్ లో పాల్గొంటున్నామని, ప్రతి అర్జీ కి సరైన పరిష్కారం చూపించి, అర్జీ దారు సంతృప్తి చెందేలా రెడ్రస్సల్ చేయడం జరుగుతోందని అన్నారు. ప్రతి నెల వినతుల పై ముఖ్య మంత్రి సమీక్షిస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. గతం లో ఎక్కువగా రెవిన్యూ సమస్యలే వచ్చేవని, రెవిన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరించడం తో ఆ వినతులు కొంత మేరకు తగ్గాయని, వ్యవసాయ, సాగునీరు, గ్రామ స్థాయి సమస్యలు ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.

### వినతులలో ముఖ్యమైనవి

బాడంగి మండలం గొల్లాడి గ్రామస్తులు తమ గ్రామం లో గల చెరువులకు వేగావతి నది నుండి ఎత్తి పోతల పధకం ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ మంత్రి కి వినతి పత్రాన్ని సమర్పించారు. బొండపల్లి మండల గిట్టుపల్లి రెవిన్యూ పరిధి లో భూమి లో హెచ్.పి.సి.ఎల్ వారు విశాఖపట్నం టు రాయిపూర్ పైప్ లైన్ల కోసం నోటీసు లు ఇచ్చియున్నారని, భూమి సుమారుగా 90 లక్షల వరకు విలువ ఉందని, పరిహారం పంపిణీ లో న్యాయం చేయాలనీ కోరుతూ దరఖాస్తును సమర్పించి యున్నారు. వైద్య శాఖ ఉద్యోగ నియామకాల గురించి , ఈనాం భూముల గురించి, భవన అనుమతులు , వ్యక్తిగతమైన రెవిన్యూ అంశాల పైన మంత్రికి మరి కొన్ని వినతులు అందాయి. సోమవారం పిజిఆర్ఎస్ కు 187 వినతులు అందాయి. మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ , జేసి సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి , డిప్యూటీ కలెక్టర్లు మురళీ , ప్రమీల గాంధీ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 187 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభం దించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 88 వినతులు అందాయి. మున్సి పాలిటీకి 08 , విద్యుత్ శాఖకు 05 , హౌసింగ్ కు 04 , పంచాయతి కు 19 , పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 17 , వినతులు అందాయి. విద్యా శాఖకు 05 , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 12 అందగా , వైద్య శాఖకు 04 అందాయి.

## బుచ్చన్నపేటలో పిడిఎస్ బియ్యం పట్టివేత



**నెల్లిమర్ల, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** మండ లంలోని బుచ్చన్నపేట జంక్షన్లో ఉన్న కుర్మాన కమల ఇంట్లో అక్ర మంగా నిల్వ ఉంచిన 8 క్వింటాళ్ల(19 బ్యాగులు) పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. వారికి అందిన సమాచారం మేరకు ఆ విభాగం ఎస్సై రామారావు తన సిబ్బందితో కలిసి దాడిచేశారు. పట్టుబడిన బియ్యాన్ని బొప్పడాం రేషన్ డీలర్ కు అప్పగించినట్లు సీఎస్ డీటీ శంకరరావు తెలిపారు. సదరు వ్యక్తిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## ప్రారంభానికి ముస్తాబైన డార్మెంటరీ భవనం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్ల గురుకుల విద్యాలయంలో శిథిలావస్థలో ఉన్న డార్మెంటరీ భవనం స్థానంలో మైలాన్ పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన డార్మెంటరీ భవనం పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమయింది. ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద రెండవ స్థానంలో ఉన్న కొప్పెర్ల గురుకుల విద్యాలయం కు వసతి సమస్య వెంటాడుతుండేది. దీనితో గత ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గురుకుల విద్యాలయ డార్మెంటరీ భవనం నిర్మాణం కోసం మైలాన్ పరిశ్రమ నిర్వాహకులతో చర్చించి భవన నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టారు. రూ. 1.5 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించారు. గురుకుల విద్యాలయ విద్యార్థులు పాత భవనంలో నివాసాలు ఉన్నప్పటికీ స్లాబ్ పెచ్చులు పడిపోవడంతో పాటు, గోడలు కూడా బీటలు వారి శిథిలావస్థ దశకు చేరాయి.వసత గృహ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు నూతన డార్మెంటరీ భవనం పనులు పూర్తవ డంతో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త విద్యా సంవత్స రానికి ఈ డార్మెంటరీ భవనాన్ని ప్రారంభిస్తే వసతి గృహ సమస్య తీరుతుంది అన్న ఆశాభావాన్ని విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీపోటీలలో కొండవెలగాడ విద్యార్థులకు పతకాలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** మండలంలోని కొండ వెలగాడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో పతకాలు సాధించారు. ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగిన జూనియర్ కుస్తీ పోటీల్లో ఎల్ చైతన్య 44 కిలోల విభాగంలో బంగారు ప తకం, ఎం రణదీప్ 48 కిలోల విభాగంలో రజత పతకం, ఎస్ రా మాంజనేయులు 47 కిలోల విభా గంలో రజత పతకం సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి జ్ఞానశంకర్, పీడీ పతివాడ శ్రీనివాసరావు, ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు అభినందించారు.




## ఉపాధి హామీ పథకం ద్వారా మౌలిక వసతులు

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 07, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ పథకం క్రింద వేతనదారులకు పని కల్పించడం ద్వారా వలసను నివారించడమే కాకుండా, కన్వర్జెన్సీ నిధులతో సిసి రోడ్లు, కాలువల నిర్మాణంతోపాటు, రైతులకు ఉపయోగపడేలా చెరువుల అభివృద్ధి, ఫారమ్ ఫాండ్స్, గోకులాల నిర్మాణం, నర్సరీల పెంపకం తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఉపాధిహామీ పథకాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకొని ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై స్థానిక డిఆర్డిఏ సమావేశ మం దిరంలో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధి వేతనదారులకు పని కల్పన, వంద రోజుల పనిదినాలు, సగటు వేతనం పెంపు, ఫారమ్పాండ్స్, ఇంకుడు గుంతలు, గోకులాలు, ఉద్యాన సాగు, పట్టుసాగు, పశుగ్రాసం పెంపకం, నర్సరీలు, కన్వర్జెన్సీ పనులు తదితర అంశాలపై నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు, జీవన ప్రమాణాలను పెంచేందుకు ఈ పథకం గొప్ప అవకాశమని, దీనిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్వామా, డిఆర్డిఏ శాఖలు రెండూ అత్యంత ప్రాధాన్యమైనవని, అభివృద్ధిలో వీటి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ ఏడాది కన్వర్జెన్సీ నిధులను శతశాతం వినియోగించుకొనేందుకు జిల్లా స్థాయిలోనే కాకుండా, మండల స్థాయిలో కూడా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. ప్రతీ గ్రామానికి ఒక చెరువును ఎంపిక చేసి, స్లూయిస్లు తదితర పనులను నిర్వహించడం ద్వారా సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ పనులను జూన్ నుంచి మొదలు పెట్టాలని ఆదేశించారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశుగ్రాసం పెంపు విస్తీర్ణం పెంచాలని, అలాగే వ్యక్తికి గరిష్టంగా 50 సెంట్ల నిబంధనను సవరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మండలానికి ఐదు బయో గ్యాస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## పీఎంఏవైకి 32వేల మంది లబ్ధిదారుల గుర్తింపు

- ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 7 , మేజర్ న్యూస్ :** జిల్లాలో వచ్చే మార్చినాటికి గృహనిర్మాణ లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని హౌసింగ్ ఏఈలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. పిఎంఏవై 2.0 కొత్త గృహాల కోసం జిల్లా వ్యాప్తంగా సుమారు 32,000 మంది లబ్దిదారులను గుర్తించడం జరిగిందని, వారికి ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో గృహనిర్మాణ ప్రక్రియ, కొత్త ఇళ్ల మంజూరుపై కలెక్టరేట్లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పిఎంఏవై (అర్బన్) 1.0 క్రింద మంజూరైన ఇళ్లలో 11,648 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో నిలిచిపోయిందని, వీటిలో ఇప్పటివరకు 3,921 ఇళ్లు పూర్తి అయ్యాయని చెప్పారు. మిగిలిన 7727 ఇళ్లను వచ్చే మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఇటీవలే అదనపు సాయం క్రింద ఎస్సి, బిసిలకు రూ.50వేలు, ఎస్టిలుకు రూ.75వేలు, ఆదివాసీ గిరిజన తెగలకు రూ.లక్ష మంజూరు చేసిందని, ఈ సాయిన్ని లబ్దిదారులు అందరికీ వర్తింపజేయాలని చెప్పారు. ఇంకా మున్సిపాల్టీల్లో సుమారు 1500 మంది లబ్దిదారులు ఉన్నారని, వీరికి ఈ అదనపు సాయాన్ని అందించేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు. జిల్లాలో పిఎంఏవై 2.0 క్రింద మంజూరు చేయనున్న ఇళ్ల లబ్దిదారులు సుమారు 32,000 మందిలో ఇప్పటివరకు సుమారు 2,250 మందికి పొజిషన్ సర్టిఫికేట్లను మంజూరు చేశారని, మిగిలిన వారికి కూడా మంజూరుచేసి, వీలైనంత త్వరగా వాటిని ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఇన్ఛార్జి పిడి జి.మురళీమోహన్, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# నియమాలు ఉల్లంఘన నియంత్రించలేరా?

**- పరిమితికి మించి ప్రయాణికులు పట్టించుకోరా..**

**- కుర్ర కారు షికారు కాకూడదు ప్రమాదం..**

**- పట్టణ ట్రాఫిక్ పై ప్రజల ఆక్రందన..**



నరసన్నపేట ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ : ఇచ్ఛాపురం పట్టణంలో పాఠశాలలకు విద్యార్థులను తరలించే ఆటో ప్రమాదానికి గురై విద్యార్థులు గాయపడ్డారు. పరిమితికి మించి వాహనాలలో రవాణా జరుగుతున్నా చూసి చూడనట్టు వ్యవహారం వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కఠిన చర్యలు చేపట్టవలసిన అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల పెను ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉంది. పలుమార్లు పత్రికల ద్వారా కథనాలు ప్రచురిస్తున్నప్పటికీ నిర్లక్ష్యంలోనే ఉన్న అధికారులు. దీనికి పెద్ద ఉదాహరణ నరసన్నపేట పట్టణమే, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ గాలికి వదిలేసారు. రోడ్డు భద్రతా నియమాలు వాహనదారులు, వినియోగదారులు, వ్యాపారులు, ప్రజలు మరిచిపోయే స్థితికి వచ్చారు. అవగాహన కల్పించవలసిన అధికారులు తీరిక లేని ఉద్యోగాలతో ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించలేకపోతున్నారు. రోడ్డు భద్రత గాలికి వదిలేసారు. వాహన పరిమితికి మించి విద్యార్థులను పాఠశాలలకు తరలించినా చర్యలు తీసుకోలేకపోతున్నారు . రోడ్లపై రై, రైమంటూ కుర్ర కారు షికారులు తీస్తున్నా నిరోధించలేకపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా అక్రమాలు ఉన్నా, ఆక్రమించుకున్నా ఏమీ చేయలేకపోతున్నారు. వాహన నిబంధనలు, కనీస ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘనలు జరుగుతున్న చర్యలు చేపట్ట లేకపోవడం తీరిక లేని పని వల్లే, అయితే సామాన్య జనాలకు మాత్రం ఈ ట్రాఫిక్ సమస్య పెద్ద సమస్యగానే మారింది. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ తో విసుగు చెందుతున్న నరసన్నపేట పట్టణ ప్రజలు ఏమి చేయాలో పాలు పోనిస్థితికి చేరుకున్నారు. ఇటీవల గ్రామపంచాయతీ అధికారులు రోడ్డు ఆక్రమణలపై దృష్టి సారించి ఇరువైపులా తొలిగింపు చర్యలు చేపట్టారు. అయినా దాని ఫలితం శూన్య స్థాయికి చేరుకుంది. ఆక్రమణలు యధాతదం లక్షలు వెచ్చించి ఆక్రమణ తొలగించినా ట్రాఫిక్ నియంత్రణలో గాని, రోడ్డు విస్తరణలో గానీ ఎటువంటి మార్పులు రాకపోవడంతో ప్రజాధనం వృధా చేశారని పట్టణవాసులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణతో పట్టణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కానీ ఆ సంతోషం మూడునాళ్ళు ముచ్చటగానే మిగిలిపోయింది . పట్టణంలో రోడ్డు విస్తరణ ట్రాఫిక్ నియంత్రణ కలగానే మారిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ పై దృష్టి సాధించి , రోడ్డెక్కిన వ్యాపారం పై, కుర్రకారు షికారుపై, పరిమితికి మించి విద్యార్థులను ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# క్రీడాకారుల ఆశలు నెరవేర్చండి.

**- మినీ స్టేడియం సంపూర్ణ నిర్మాణానికి సహకరించండి.**

**- కేంద్రమంత్రి రామ్మోహన్ కు వినతి.**




: వై ఎం సీఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు.

నరసన్నపేట ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నరసన్నపేట పర్యటనలో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా నరసన్నపేట లోని మినీ స్టేడియం నిర్మాణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి క్రీడాకారుల ఆశలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేసిన నరసన్నపేట మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు. నరసన్నపేట పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువు దగ్గర ఇండోర్ మిని స్టేడియం నిర్మాణం చేయుటకు 2018 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో ఎన్టీఆర్ క్రీడా వికాసం పేరుతో స్పోర్ట్స్ అథారిటీ నుండి నిధులు మంజూరు చేసి మినీ స్టేడియం నిర్మాణ పనులు జూన్ 6, 2018 వ తేదీన అప్పటి రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చేతుల మీదుగా ప్రారంభించి 80% పనులు తెలుగుదేశం ప్రభుత్వం ద్వారా పూర్తి చేయబడ్డాయని, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి స్టేడియం నిర్మాణ పనులపై శీతకన్ను వేసిందని, మిగిలిన 20% పనులు పూర్తయ్యేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి స్టేడియం నిర్మాణం పనులు పూర్తి చేయాలని, క్రీడాకారుల ఆశలు నెరవేర్చాలని, పలువురు క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు కింజరాపు ఎర్రం నాయుడు ఇండోర్ మినీ స్టేడియం గా నామకరణం చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేసిన నరసన్నపేట మాజీ సర్పంచ్, వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు, కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం

శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్:

శ్రీకాకుళం ఆర్టీసీ ఆధ్వర్యంలో నడపబడుతున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 20 వ బ్యాచ్ ను జిల్లా ప్రజా రవాణా అధికారి ఆకాశపు విజయకుమార్ , ప్రారంభించారు. తదుపరి 21 వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదిగా, జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 సం నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులు. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలని మనవి.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం 1.2, వ డిపో మేనేజర్లు శ్రీ అమరసింహుడు, శర్మ, పర్సనల్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, అసిస్టెంట్ మేనేజర్ రమేష్, శిక్షకుడు జి.న్. రావు, సుమన్



పాల్గొన్నారు.ఫీజు మరియు ఇతర వివరములకు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు 7382923293, 7095040608

# శ్రీకాకుళం



## చిన్నారి ప్రాణం ఖరీదు రక్తదాత

**- యువత రక్తధానానికై ముందుకు రావాలి**

**- లైన్స్ క్లబ్ మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం.శివతేజ**

శ్రీకాకుళం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:

అత్యవసర పరిస్థితులలో రక్తదాతలే ప్రాణదాతలని లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం.శివతేజ పట్నాయక్ సోమవారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చిన్నారునికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా, నగరంలో మంగువారితోటకు చెందిన కె.వెంకటేష్ తన రక్తపు సిరాను స్థానిక లైన్స్ బ్లడ్ బ్యాంకులో అందించి చిన్నారి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా ఉర్లం.శివతేజ మాట్లాడుతూ యువత అపోహాలు వీడి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చెయ్యాలని, ముఖ్యంగా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, అలాగే మన చుట్టూ పరిసర ప్రాంతాలలో జరిగే కొన్ని వేడుకలలో రక్తదానం భాగం చేయాలన్నారు. శ్రీకాకుళం నగరంలోనే కాకుండా, జిల్లా మొత్తముగా ఉన్న రక్త నిధి కేంద్రాలలో రక్త నిల్వాలు నిండుగా ఉన్నాయని, వేసవి లో వృద్దులకు, పిల్లలకు, గర్భిణీలకు ఇతరాత్ర అనారోగ్యులకు రక్తం చాలా అవసరమన్నారు. అనంతరం నేటి రక్త దాత కె. వెంకటేష్ కు బంగారు పతకంతో పాటు, ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రక్త దాత కె.వెంకటేష్, లైన్స్ బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ వందన, ధన లక్ష్మి, మని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో 190 ఫిర్యాదుల నమోదు



శ్రీకాకుళం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: జిల్లా పరిషత్సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మార్గదర్శనంలో "మీ కోసం" కార్యక్రమం జరిగింది. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అధికారులు స్వీకరించారు. కలెక్టర్ స్వయంగా ప్రజల ఫిర్యాదులను ఆలకించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా స్వీకరించిన అర్జీలను ఒకేసారి సమర్థవంతంగా పరిష్కరిస్తే, అదే ఫిర్యాదు మళ్లీ వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, వాటిని సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. వివిధ విభాగాల నుండి మొత్తం 190 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 79 ఫిర్యాదులు రాగా, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించి 40 ఫిర్యాదులు, పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి 19 ఫిర్యాదులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్‌కు సంబంధించి 10 ఫిర్యాదులు, పురపాలక పరిపాలన మరియు సర్వే సెటిల్మెంట్స్, భూ రికార్డులు, గ్రామీణాభివృద్ధి శాఖల నుండి చెరో 5 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇతర శాఖల నుండి కూడా ఫిర్యాదులు అందాయి. స్వీకరించిన ఈ ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# నకిలీ పోలీసు అరెస్టు




**పాలకొండ,ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** కొత్తగా వచ్చిన కానిస్టేబుల్ అని లేదా ఎఎస్సై అని చెప్పి, ఎస్ఐ కుమారునికి ఆరోగ్యం బాగోలేదని, హాస్పిటల్ లో ఉన్నారని, ఫోనే పే ద్వారా డబ్బులు పంపించమని, క్యాష్ ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేసిన వ్యక్తి ని అరెస్టు చేసినట్లు డి ఎస్పీ ఎం. రాంబాబు తెలిపారు. సోమవారం అయన విలేకరుల తో మాట్లాడారు. సాంకేతిక నైపుణ్యాల ఆధారంగా, పోలీస అని చెప్పి డబ్బులును అమాయక ప్రజల వద్ద నుండి కాజేసిన వీరఘట్టం పోలీసులు ను డి ఎ స్పీ అభినందించారు. ముద్దాయి గూగుల్ మ్యాప్ లో వర్తక వ్యాపారస్థులు యొక్క పేర్లు ఫోన్ నెంబర్లు అడ్రస్ తీసుకొని, ఆ ఏరియా ప్రాంతాల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఎసిఐ గారి యొక్క కొడుకుకి బాగోలేదని తాను కొత్తగా వచ్చిన కానిస్టేబుల్ లేదా %ూూ×% అని చెప్పి. ఎసిఐ గారి కొడుకు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని అర్జెంటుగా ఫోన్ పే ద్వారా డబ్బులు కావాలని తర్వాత జ్యూస్ ఇస్తామని నమ్మబలికి డబ్బులు తీసుకుంటాడు. ఆ తర్వాత ఫోన్ స్విచాఫ్ చేస్తుంటాడు. అదేవిధంగా వీరఘట్టం పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 31 తేదీన సాయంత్రం వీరఘట్టం గ్రామంలో ఉన్న జనతా రైతు డిపో వర్తక వ్యాపారస్తుడకు ఫోన్ చేసి వీరఘట్టం ఎస్సై కొడుకుకి బాగోలేదని హాస్పిటల్లో ఉన్నాడని నేను కొత్తగా వచ్చిన కానిస్టేబుల్ అని అర్జెంటుగా ఫోన్ పే చేయాలని తర్వాత మీకు క్యాష్ ఇస్తామని నమ్మబలికాడు. అంతట తన దగ్గర ఫోన్ పేలో డబ్బులు లేకపోవడంతో వేరొక వ్యక్తి యొక్క నెంబర్ ఇవ్వగా అతను కూడా ఫోన్ పే లో డబ్బులు లేవు అని చెప్పి మా గ్రూపులో పోస్ట్ చేస్తాను అందులో ఎవరైనా మీకు సహాయం చేస్తారని చెప్పినాడు వెంటనీ ఆ గ్రూపులో సదరు సంతోష్ కుమార్ నిందితుడు నెంటరు ను పోస్ట్ చేశాడు. గ్రూపులో ఉన్న ఒక సభ్యుడు ప్రతాప్ ఆ నెంబర్కు ఫోన్ చేసి అడుగగా 'ఇదేవిధంగా చెప్పడంతో అతను నమ్మి అతని వద్ద కూడా డబ్బులు లేకపోవడంతో తన ప్రక్కన ఉన్న పిర్యాది ఫోన్. సెంటర్ నుంచి 28,000 ఫోన్పే ద్వారా నిందితుడికి పంపించి వేసినాడు. తర్వాత నిందితుడు ఫోన్ నంబర్ స్విచ్ ఆఫ్ రావడంతో వీరఘట్టం పోలీస్ స్టేషన్ కు వెళ్లి తెలుసుకోనగా మోసపోయామని గ్రహించారు అంతట వీరఘట్టం పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా తేదీ 29 3 2025 ది న సంతకవిటి గ్రామంలో సంతకవిటి మండల పరిధిలో కూడా సిమెంట్ వ్యాపారస్తుడు శు, పై తెలిపిన నిందితుడు మరియు అతని స్నేహితుడు కలిసి ఫోన్ చేసి ఇదే విధంగా అనగా సంతకవిటి ఎస్సై కొడుకుకి బాలేదు హాస్పిటల్లో ఉన్నారని అర్జెంటుగా ఫోన్ పే ద్వారా డబ్బులు అవసరమని క్యాష్ ఇచ్చేస్తామని చెప్పగా అక్కడ కూడా అదే విదంగా షాపు ఓనర్ దగ్గర డబ్బులు లేకపోవడంతో, తన యొక్క కస్టమర్స్ అయిన ముగ్గురు వ్యక్తులు ద్వారా 15000,12000, 70000 రూపాయలను నిందితుని బోసి నంబర్స్ కు పంపించి వేసినారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ వెళ్లి తెలుసుకొనగా మోసపోయామని గ్రహించారు దానిపై సురకవీటి పోలీసులు కేసు నమోదు చేసినారు.

దీనిపై ఎస్పీ, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.వి. మాదవ్ రెడ్డి, ఐపిఎస్ కేసును చేదించాలని అదేశాలు జారీ చేయగా, వారి ఆదేశాలు మరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పాలకొండ ఆధ్వర్యంలో వీరఘట్టం ఎస్సై జి కళాధర్, వి చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్ మరియు వి నవీన కానిస్టేబుల్ కలిసి బృందంగా ఏర్పడి, సాంకేతికంగా ముద్దాయి యొక్క లొకేషన్ తెలుసుకొని, విజయవాడ వెళ్లి అక్కడ ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేశారు. డిఎస్పీ పాలకొండ ఎం. రాంబాబు ఈ పోలీసు బృందమును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో సిఐ చంద్ర మౌళి, ఎస్సై లు ప్రయెగా మూర్తి, చక్రధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ప్రొబేషనరీ ఎస్సైలు






**పార్వతీపురం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం గుంటూరు,కర్నూల్ రేంజ్ కి సంబందించిన 36 మంది నూతన ప్రొబేషనరీ ఎస్సైలును ప్రాక్టికల్ శిక్షణ ఎక్ట్రిమిస్ట్ ప్రభావిత పోలీస్ స్టేషన్లు నిమిత్తం పార్వతీపురం మన్యం జిల్లా కు కేటాయించారు. 36 మంది నూతన ప్రొబేషనరీ ఎస్ఐ లు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ఎస్..వి.మాధవ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనేపథ్యంలో ఎస్పీ నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్ఐలతో సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వారికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ వారి వివరాలు,ఏమి చదువుకున్నారు,శిక్షణ గురిండి అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన విధులపై అవగాహనా కల్పించేందుకు వారికి పోలీస్ స్టేషన్లను కేటాయించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులను నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రాక్టికల్ శిక్షణలో వారికీ కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలను తరుచూ సందర్శించాలని, ముఖ్యంగా ఏజెన్సీ ఎక్ట్రిమిస్ట్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించాలని, అక్కడ ప్రజలతో సమావేశం అయ్యి వారితో మమేకమై వారికీ సైబర్,నక్షలిజమ్,మత్తుపదార్ధాల,నాటుసారా వల్ల కలిగే దుష్ప్రభావాలు గరించి అవగాహన కల్పించాలన్నారు మరియు వారిద్వారా సరిఅయిన సమాచారాన్ని సేకరించాలన్నారు. .

ఆర్ ఓబి,కూంబింగ్ ఆపరేషన్ లు గురించి తెలుసుకొని,నిర్వహించాలని, చుట్టూ పక్కల ఏజెన్సీ ఎక్ట్రిమిస్ట్ ప్రభావిత ప్రాంతాలలో సంచరించే దళాల గురించి, వారికీ సహయం చేసేవారి గురించి వివరాలు, మునుపటిగా జరిగిన సంఘటనలు గూర్చి తెలుసుకోవాలన్నారు. వారం వారం జరిగే సంతలు సందర్శించడం, వాహన తనిఖీలు చేయడం, ఇన్ఫర్మేషన్ సేకరించడం మొదలగు అంశాల గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలని, ఎక్కడా ఏవిధమైన అనుమానం వచ్చిన వెంటనే సీనియర్ అదికారులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, ఐపిఎస్,సి సి ఎస్ సిఐ అప్పరావు , ఏఆర్ ఆర్ఐ లు నాయుడు, రాంబాబు, శిక్షణ నిమిత్తం జిల్లాకి విచ్చేసిన ప్రొబేషనరీ ఎస్సైలు పాల్గొన్నారు.

## పాఠశాలలో కాసేపు ఆగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు



**సీతానగరం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రములో జరుగుతున్నా పదవ తరగతి స్పాట్ కేంద్రములో గల ఉపాధ్యాయిలను కల్సి కృతజ్ఞతలు తెలియజేయుటకు వెళ్తు మార్గ మధ్యములో మరిపి వలస జిల్లా పరిషత్ పాఠశాలలో కాసేపు ఆగి స్థానిక ఉపాధ్యాయులతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు మండలంలో పాఠశాలల పరిస్థితి ఉపాధ్యాయులు పరిస్థితి తెలుసుకోవడం జరిగింది అనంతరం ఆయనకు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆయనను పుష్ప గుచ్చం సాలువతో సత్కరించారు అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ సెలవు రోజుల్లోస్పాట్ లో పనిచేసిన రోజులకు కంపెనిన్సట్ చేయమని ప్రా తినిద్యం చేస్తానని,పెండింగ్ డి ఎ లు సంపాదిత సెలవు నగదు జమా చేయాలనీ, అలాగే సర్వీస్ రూల్స్ సాధించి పదోన్నతులు సాధించి తీసుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వాలేటి తవిటి నాయుడు ప్రధాన కార్యదర్శి కాగానా విజయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట శశి కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంకపల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో
# నీరు, నీడ కరువు




**గరుగుబిల్లి,ఏప్రిల్ 4,మేజర్ న్యూస్:** ప్రస్తుతం రోజురోజుకు ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగముగా ఆయా గ్రామ పంచా యతీల్లో పనులు జరుగుతున్న ప్రదేశంలో నీరు నీడ ఏర్పాటు చేసిన దాఖలాలు కనబడటం లేదు. వాస్త వానికి ప్రస్తుతం ఎండలు తీవ్రత పెరుగుతుండడంతో పనులు జరిగే ప్రదేశంలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు,ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులు ఉండేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ లను నీడ నిమిత్తం ఏర్పాటు చేయాల్సి ఉంది. అయిన ప్పటికీ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని పలువురు అంటు న్నారు. ఆయా గ్రామ పంచాయతీ లకు ఉన్నతాధికారులు నిర్దేశించిన మేరకు పనులు పరిశీలనకు వెళు తున్న ప్రోగ్రాం అధికారి (ఎంపిడిఓ) కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు పేర్కొంటున్నారు. ప్రోగ్రాం అధికారి పనులు పరిశీలనకు వెళుతున్న సమయంలో సంబంధిత సాంకేతిక సహాయకులు(టెక్నికల్ అసిస్టెంట్ లు) పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉండకపోయినప్పటికి ఎందుకు రావడం లేదన్న అడిగిన దాఖలాలు లేవని పలువురు పేర్కొం టున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకుని ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పిం చేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పలువురు అంటున్నారు.

# ఆర్టీసీలో అక్రమ సస్పెన్షన్ అన్యాయం: సీతాలక్ష్మి




**పార్వతీపురం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ కార్మికుల పట్ల అనుసరిస్తున్న తీరు సరైనది కాదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ప్రశ్నించిన కార్మికులను సస్పెండ్ చేయడం అన్యాయమని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సీతాలక్ష్మి అన్నారు. ఏఎస్టి బాబు పై విధించిన అక్రమ సస్పెండును ఎత్తివేయాలని పార్వతీపురం ఎస్.డబ్ల్యు.ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ డిపో గేటు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కె.సీతాలక్ష్మి మాట్లాడుతూ డిపో మేనేజర్ కార్మికులను 1/2019 సర్క్యులర్కు విరుద్ధంగా సస్పెండ్, ట్రాన్స్ఫర్లు చేస్తున్నారని ఇది చాలా అక్రమమైన చర్యని అన్నారు. ఏఎస్టి బాబు గతం నుండి డిపోలో జరుగుతున్న అనేక అక్రమ పనులకు అడ్డుపడుతూ, ప్రతి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను వ్యతిరేకిస్తున్నడంతో ఓడి కండక్టర్ జే.ఎం.రావుతో తప్పుడు కంప్లైంట్ రాయించుకొని దాని ఆధారంగా, ఏ.ఎస్.టి.బాబును సస్పెండ్ చేయడం అన్యాయమని తెలిపారు. ఈ అన్యాయమైన చర్యని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎస్.డబ్ల్యు.ఎఫ్ యూనియన్ పట్ల డిపో మేనేజర్ కక్షపూరితమైన చర్య చేపట్టియున్నారని, దీన్ని మానుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక విధానాలకు ఎస్.డబ్ల్యు.ఎఫ్ యూనియన్ వ్యతిరేకమని, కండక్టర్ ఏ.ఎస్.టి.బాబు విధి నిర్వహణలో తప్పుడు కార్యక్రమాలు చేపడితే, దానిపైన విచారణ చేపట్టి, మేమో జారీ చేసి, క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆ క్రమంలో అతని తీరు మారకుంటే సస్పెండ్ చేయాలే గాని, ఎటువంటి కారణం లేకుండా కార్మికుల మధ్య ఉండే చిన్న పాటి ఘర్షణను, ఆసరాగా తీసుకొని ఇటువంటి విఘూతానికి పాల్పడడం అన్యాయమని, వెంటనే ఏఎస్టిబాబును మరల విధుల్లోకి తీసుకొని అతనిపై ఉన్న సస్పెండ్ ఆర్డర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు మాట్లాడుతూ అక్రమ చర్యాలపై పెట్టే శ్రద్ధ బస్సుల ఫిట్నెస్ లపై, ప్రతి గ్రామానికి బస్సు నడిపేందుకు కృషి చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల ద్వంద్వ వైఖరిని అనుసరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మిక వర్గం పై జరిగిన ఈ అన్యాయాన్ని ఇతర కార్మిక సంఘాలు, ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం జోనల్ అధ్యక్షులు వి.రాములు, విజయనగరం డిపో కార్యదర్శి ఏ.చంద్రయ్య, బి లక్ష్మి, డి.ఎస్.రావు పార్వతీపురం డిపో అధ్యక్షులు ఎస్.ఎస్.రావు, సిహెచ్.ఎల్.రావు, జి.ఎస్.రావు, టి.వెంకటి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా విశాఖ నగరానికి చెందిన షఫి మహమ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. షఫి మహమ్మద్ 2009 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఆయన 2024 నవంబర్ నుంచి ప్రాంతీయ వార్తా విభాగంలో సహాయ సంచాలకుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో ఒడిషా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ పోర్టుబ్లయిర్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు విభాగాల్లో పనిచేశారు. క్షేత్ర ప్రచార విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. కేంద్ర ప్రభుత్వంచే వెలువడుతున్న యోజన అభివృద్ధి మాసపత్రికకు సంపాదకుడిగా, డిఒపిటి ప్రాంతీయ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహించారు. దూరదర్శన్ వార్తా విభాగాన్ని మరింతగా మెరుగ్గా తీర్చిదిద్దుతానని, ప్రభుత్వ పథకాలను దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్తానని షఫి మహమ్మద్ స్పష్టం చేశారు.

# వాయు కాలుష్యం ప్రభావం వల్లే మరణాలు అధికం




**నెల్లిమర్ల, మార్చి 7, మేజర్ న్యూస్:** నేడు వాయు కాలుష్యం పెరిగిపోవడం వల్ల సాధారణ మరణాల కంటే వాయు కాలుష్యం వల్ల ఎనిమిది రెట్లు ఎక్కువగా మరణాలు సంభవిస్తాన్నాయని మిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భానుప్రకాష్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాయు కాలుష్యం ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయమై పిపిటి ద్వారా వివరించారు. అనంతరం డాక్టర్ జి.రమేష్ ఆహారం-ఆరోగ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ ఎం.పల్లవి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయుడువలసలో పారిశుధ్య పనులు



**రామభద్రపురం, ఏప్రిల్ 7(మేజర్ న్యూస్):** మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అడపా ఈశ్వర రావు ఆధ్వర్యంలో సోమ వారం పెద్ద ఎత్తున పారిశు ధ్య పన ఎలు నిర్వహిం చారు. వీధి కాలువల్లో పూడికలు తీయడంతోపాటు మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ వంటి కార్యక్రమాలు కూడా చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ అపారిశుధ్యం నిర్మూళనకు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బేబీ నాయన



**రామభద్రపురం, ఏప్రిల్ 7(మేజర్ న్యూస్):** రాష్ట్రంలోని మహిళలందరిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ధ్యేయమని బొబ్బిలి బేబీనాయన తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ రాంనగర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మహిళా సంక్షేమం కోసంప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అభివృద్ధి పథకంలో ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పౌష్టికాహారంపై మహిళలు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేసి పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు, ఎం పీటీసీ సభ్యులు భవిరెడ్డి చంద్ర, వసంతుల తిరుపతిరావు, మేజరు పంచాయతీ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, ఐసీడీఎస్ పీవో రాజ్యలక్ష్మీ, తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, ఎంపీడీవో రత్నం, రామభద్రపురం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కావు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్ఎస్ గోదాం లను తనిఖీ చేసిన సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ రాజేశ్వరి



**గుమ్మలక్ష్మీ పురం, ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్):** సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఐ. రాజేశ్వరి స్థానిక జిసిఎంఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం.ఎల్ ఎస్. పాయింట్ ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గోదాంలో ఉన్న స్టాకులు, రికార్డులను సన్నంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెల డిఆర్ డిపోలకు గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాలకు ప్రభుత్వం అందిస్తున్న సరుకులను మొదటి వారంలోనే పంపించాలని సూచించారు. ఎక్కడైనా లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు తమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని ఎం. ఎల్. ఎస్ పాయింట్లను తనిఖీ చేయడము జరుగుతున్నదనీ, అందులో భాగంగా గుమ్మలక్ష్మీపురం ఎం యల్ యస్ గోదాములను సోమవారం పరిశీలించామని అన్నారు. ఈమె వెంట ఎమ్మెల్యే గోదాం ఇన్చార్జి సాంబశివరావు, సిబ్బంది ఉన్నారు.

## 30 లోపు ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ



**పాలకొండ, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి మొత్తం ఆస్తి పన్నును ఏప్రెల్ నెలాఖరులోగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ ఇస్తూ రాష్ట్ర పభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని నగర పంచాయితీ కమీషనర్ తుమ్మి జయరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను దారులకు ప్రభుత్వం శుభవార్త తెలిపిందని, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రెల్ 30 నాటికి చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5% రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జి.ఓ.ఆర్.టి నెం. 267 జారీచేసిందన్నారు. నేటినుండి నగర పంచాయితీ కార్యాలయంలో ట్యాక్స్ చెల్లించి రాయితీ పొందొచ్చున్నారు. ఈ సందర్భంగా నగర పంచాయితీలో 9 సచివాలయముల అడ్మిన్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలందరికీ 5% రాయితీ గుర్చి అవగాహన కల్పించి ట్యాక్స్ దారులు లబ్ది పొందే విధంగా చూడాలన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి



**పార్వతీపురం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 09 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ అదాం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీ మృతి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం, దంగబద్ర గ్రామ పంచాయితీ, దంగబద్ర వలస గ్రామంలో పల్ల.సీతమ్మ మధ్యాహ్నం గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం నకు 3 గం.లకు పనికి వెళ్ళింది. అయితే ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో వృద్ధురాలు పని నుంచి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో సొమ్మసిల్లిపోయి మరణించింది. పని ప్రదేశం వద్ద ఎటువంటి సౌకర్యాలు అధికారులు కల్పించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

## గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారం చేయండి



**సీతానగరం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశలవారి పోరాటంలో భాగంగా గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారం చేయండి అని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు జి.వెంకటరమణ ఆధ్వర్యంలో వీఆర్ఏ సంఘం నాయకులు ఆర్, ఆనంద్ డిప్యూటీ తహసిల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు, ఈ మేరకు సిఐటియు నాయకులు జి.వెంకటరమణ మాట్లాడుతూ గ్రామ సేవకులకు కనీస వేతనం రూ, 26 వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, 010పద్దు కింద వేతనాలు చెల్లించాలని, నామినేలను కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు జి.ఆనంద్, బి. జోగులు, జోజి, లక్ష్మం, ఆశిరమ్మ పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**గరుగుబిల్లి,ఏప్రిల్ 7,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా భార తీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా భార తీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు సిరియాల శ్రీనువాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు ఆయా వీధులలో బైక్ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక లలో భాగంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పలు కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బి జె పై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం,ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు.జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిష్కారంలో అర్జీలు రీఓపెన్ కారాదని కలెక్టర్ అధికారులకు తేల్చిచెప్పారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధారాణి భాగస్వామ్యమై అర్జీదారులు నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 110 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని,నాణ్యత గల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన వినతులను క్షుణంగా పరిశీలించి, తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేస్తే సహించబోమని పేర్కొన్నారు. కాగా సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వాటిలో కొన్ని వినతుల వివరాలు ఇలా ఉన్నాయి.కురుపాం మండలం ఆగంగూడ గ్రామంలో 56 కుటుంబాలు తాగునీటి కోసం 3 కి.మీ.దూరంలో వేరే ప్రాంతానికి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నాయని, వేసవి కారణంగా ఆ బావి నీరు ఇంకి పోవడంతో నీరు లేక చాలా అవస్థలు పడుతున్నామని, కావున తమ గ్రామంలో బోరుబావిని మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు వినతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు.కొరియా గ్రామాలైన పలుగుచెన్నూరు, పట్టుచెన్నూరు,కొదమ, గంజాయిభద్ర, గ్రామాల్లోని గిరిజన విద్యార్థులకు తెలుగులో పాఠాలను బోధించడంతో అర్థం కావడం లేదని, కావున జాతవు భాష తెలిసిన ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు అర్జీని అందించారు.పాచిపెంట మండలం మెలియా కంబూరు పంచాయతీలోని ములగపాడు, కందివలస, కాకులు మామిడి గ్రామాలకు, అలాగే కేరంగి పంచాయతీలోని వంకమామిడి, కప్పరాయి గ్రామాలకు తాగునీటి బోర్లు మంజూరు చేయాలని కోరుతూ బి.సన్యాసి కలెక్టరుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. కురుపాంలో అసంపూర్తిగా నిలిచి పోయిన కాలువలు, రహదారి పనులను పూర్తి చేసి అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు, ఇతరులు దరఖాస్తు అందజేశారు.సర్వే నెం.48లోని తనకు చెందిన కొండపోడు భూమి ఆక్రమణకు గురైందని, కావున ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని, తన భూమిని అప్పగించాలని కోరుతూ కొమరాడ మండలం దంగభద్ర గ్రామవాసి బి.మోహనరావు ఫిర్యాదు చేశారు. జియ్యమ్మవలస మండలం బూరి రామినాయుడువలసలో సామాజిక భవనాన్ని మంజూరుచేయాలని బి.ఆనందరావు దరఖాస్తును అందజేశారు. కేసంగిభద్ర గిరిజన సంక్షేమ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుక్ గా పనిచేసి 2004 డిసెంబర్ 31వ తేదీన సర్వీసులో ఉంటూ మరణించారని, కావున కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగాన్ని మంజూరుచేయాలని కోరుతూ పార్వతీపురం నుంచి ఎన్.వాణికుమారి వినతి పత్రం అందించారు. 100% వైకల్యంతో మంచాన పడి ఉన్న తనకు ఎన్టీఆర్ భరోసా కింద రూ.15వేలు ఫించను మంజూరు చేయాలని వీరఘట్టం మండలం దాసుమంతాపురంకు చెందిన ఎన్.విజయకుమార్ దరఖాస్తును అందజేశారు. మక్కువ మండలం శంబర గ్రామానికి చెందిన తేలు సంతోష్ కుమార్ కలెక్టరుకు అర్జీని ఇస్తూ, తన కుమారుడు మోక్షిత్ అంగవైకల్యం కారణంగా వైద్యం కొరకు ప్రతి నెల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని, కావున తన కుమారునికి ఫించను మంజూరుచేయాలని వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో డ్వామా, ఐసీడీఎస్ పీడీలు కె.రామచంద్ర రావు, డా. టి.కనక దుర్గ, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.శ్యామల, డా. ఎస్.మన్మథరావు, డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు డా. టి.జగన్మోహనరావు,డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు బి.చంద్రశేఖర్, ఓ.ప్రభాకరరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టూర్‌కి వెళ్లి దాక్కుంటున్న వైసీపీ కౌన్సిలర్లు: బెలగాం



**పార్వతీపురం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వైసీపీ కౌన్సిలర్లు బెంగళూరు వంటి ప్రాంతాల్లో టూర్ కి వెళ్లి దాక్కుంటున్నారని మాజీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు బెలగాం జయప్రకాష్ నారాయణ(జయబాబు) అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కౌన్సిలర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు ఓ పత్రికలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రకటనలు చేస్తున్నారనిఅన్నారు. ఇటీవల 18 మంది కౌన్సిలర్లతో ఎమ్మెల్యే విజయచంద్ర నాయకత్వంలో పురపాలక కమిషనర్, జేసీలకు చైర్పర్సన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస పత్రాలు ఇవ్వడం జరిగిందని అధికారుల సమక్షంలో 18 మంది కౌన్సిలర్లు సంతకాలు స్వయంగా పెట్టి పత్రాలు అందజేశారని వివరించారు. దానికి జీర్ణించుకోలేని వైకాపాశ్రేణులు నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దొంగ సంతకాలు చేయించారని ఆరోపణ చేయడం సరికాదని అధికారులు సమక్షంలోనే అంత సంతకాలు పెట్టారని ఆయన అన్నారు. శాసనసభ్యులు విజయ్ చంద్ర పై విశ్వాసం ఉండబట్టే 18 మంది కౌన్సిలర్లు ఊర్లోనే ఉన్నారని ప్రజా సమస్యల పై స్పందిస్తున్నారని వార్డుల్లో పర్యటించి ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నారని అన్నారు. కనీసం బడ్జెట్ సమావేశాలు కూడా ఏర్పాటు చేయకుండా భయంతో బెంగతో వైకాపా కౌన్సిలర్లు ఊర్లు పట్టుకొని తిరుగుతున్నారని ఆయన అన్నారు. ఆ పార్టీ నాయకులకు ఆ కౌన్సిలర్లపై నమ్మకం లేకపోబట్టే ఊర్లో తీసుకుని పోతున్నారని అన్నారు. అవిశ్వాస తీర్మానం నిబంధనలు తెలుసుకోకుండా వైకాపా నాయకులు, అందుకు వత్తాసు పలికే పత్రికలు ప్రకటనలు చేస్తున్నాయని తెలుసుకొని మాట్లాడటం మంచిది అని జయ బాబు అన్నారు 30 మంది కౌన్సిలర్లలో 16 మంది మద్దతు ఉంటే సరిపోతుంది అన్నారు. కౌన్సిలర్ రవికుమార్ మాట్లాడుతూ తనపై అనేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఎక్కడైనా భూకబ్జాలకు పాల్పడితే నిరూపించితే రాజకీయాలకు దూరంగా ఉంటానని ఆయన సవాల్ విసిరారు. ఎవరు తప్పుడు మనుషులు ఎవరవి తప్పుడు ఆలోచనలో ప్రజలకు తెలుసుని నిరాధార ఆరోపణ చేయడం సరి కాదని ఆయన అన్నారు. కౌన్సిలర్ ఆనంద్ మాట్లాడుతూ తను దళితుడిని వైకాపా వర్గాలు టార్గెట్ చేశాయని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక సంఘంలో ఎమ్మెల్యే విజయచంద్ర చేస్తున్న అభివృద్ధి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నచ్చి తెలుగుదేశం పార్టీలో చేరానని ఆయన అన్నారు.

వార్డును అభివృద్ధి చేసుకోవాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని నమ్మి అందులోకి వచ్చానని, ఎమ్మెల్యే అన్ని విధాల సహకరిస్తూ వార్డు అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయన అన్నారు. తను ఓ కళాశాలలో పనిచేస్తూ కౌన్సిలర్ గా ఉన్నానని ఆరోపణ చేయడం సరికాదని అది రుజువు చేయాలని ఆయన అన్నారు లేని పక్షంలో న్యాయబద్ధంగా పోరాటం చేస్తారని అప్పుడు ఆరోపణ చేసే వారికి తగిన గుణపాఠం జరిగేలా చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జీపీగా సూర్యనారాయణ



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 07 , మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ న్యాయవాదిగా ఆర్.సూర్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ జిపిగా పనిచేసిన శ్రీనివాసరావు పదవీకాలం ముగియడంతో, ఆయన స్థానంలో సూర్యనారాయణ నియమితులయ్యారు. ఆయన ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం, జిపిగా బాధ్యతలను స్వీకరించారు. ఆయన జీపీగా మూడు సంవత్సరాలపాటు సేవలు అందించనున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**పార్వతీపురం,ఏప్రిల్7, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆరోగ్య కార్యాలయం నుండి సోమవారం జండా ఊపి ప్రారంభించారు. మెరుగైన ఆరోగ్యానికి సంబంధించిన స్లొగన్స్ నినాదాలు చేస్తూ వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ కొనసాగించారు.అనంతరం ఎన్జీఓ హోమ్ లో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రారంభంతో ఆశాజనకమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని ఆరోగ్యమే మహాభాగ్య%శీ% అని హితవు పలికారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదాన్ని అనుసరించి ప్రారంభం అనగా పుట్టుక నుండే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని అందుకు గాను మాతా,శిశు ఆరోగ్యం పెంపొందించేందుకు కృషి చేయాలనీ,గర్భిణీ,శిశు,బాలింత ఆరోగ్యానికి సంబంధించిన వైద్య సేవలు పక్కగా అందజేయాలని, గర్భిణీ మాతృ సేవలు పొందడం ద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ నివ్వడమే ద్యేయంగా సరైన వివాహ వయస్సు,నిర్దేశించిన క్రమంలో గర్భిణీ ఆరోగ్య తనిఖీలు,ఆసుపత్రి ప్రసవాలు,సాధారణ ప్రసవాలు,శిశు ఆరోగ్య పర్యవేక్షణ,షెడ్యూల్ ప్రకారం టీకాలు ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్ అందజేయవచ్చని తెలిపారు. పుట్టుక నుండి తుది వరకు మానవుని ఆరోగ్యాన్ని అనేక అంశాలు ప్రభావితం గావిస్తాయనీ, ఆరోగ్య కరమైన జీవనశైలి, ఆహారనియమావళి,వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని తద్వారా ఆరోగ్య కరమైన సమాజం ఏర్పడి,జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కెవిఎస్ పద్మావతి,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డా ఎం. వినోద్ కుమార్,పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ విజయ్ మోహన్,కార్యాలయ సూపరింటెండెంట్ కామేశ్వరరావు,డెమో యోగీశ్వరరెడ్డి,సన్యాసిరావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**సీతానగరం ఏప్రిల్ 7,మేజర్ న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పి పావని .పి ఉషారాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ మేరకు వైద్యాధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వారి యొక్క ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ప్రతి ఏడాది ఏప్రిల్ ఏడో తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించు కోవాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పిలుపు నివ్వడం జరిగిందన్నారు.ఈ మేరకు ప్రజలను ప్రభావితం చేసే అనేక ఆరోగ్య సమస్యలపై అవగా హన పెంచేందుకు ఆరోగ్య దినోత్సవ మును కేటాయించడం జరిగింద న్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని జీవన నాణ్యత ను పెంచుకోవాలని చెప్పటమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాల నుకుంటే ఖచ్చితంగా కొన్ని జీవన శైలి పద్ధతులు పాటించాలని, శరీరంలో తగినంత నీరు ఉంటేనే కెరియర్ పనితీరు సక్రమంగా ఉంటుందని, ఆక్సిజన్ అందేలా నీరు సహకరిస్తుందని శరీరంలో నీరు తగ్గితే ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు.సమతుల భోజనాన్ని ప్రతి పూట తినాలని, తినే భోజనంలో ప్రోటీన్లు ఫైబర్ ఐరన్ ఆరోగ్యకరమైన కొవ్వు విటమిన్లు ఖనిజాలు అన్నీ ఉండేలా చూసు కోవాలని, పండ్లు కూరగాయలు తృణధాన్యాలు కోడిగుడ్లు, చికెన్ వంటివి తింటే అన్ని రకాల పోష కాలు శరీరానికి అందుతాయన్నారు. ఎముకలు కండరాలు బలంగా ఉండాలంటే ఎంతో కొంత శారీరక శ్రమ చేయాలని, శారీరక శ్రమ చేయ డం వల్ల మానసిక స్థితి కూడా మెరుగుపరచుకోవచ్చు,గుండె ఆరో గ్యాన్ని కాపాడుకోవచ్చు, ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, బరువు పెరగ కుండా నియంత్రణలో ఉంచు కోవచ్చునని తెలిపారు.ధూమపానం వల్ల ప్రమాదకరమైన రసాయనాలు విడుదలవుతాయని, అవి శరీరంలో చేరి ఊపిరితిత్తుల క్యాన్సర్ శ్వాస కోస సమస్యలు, గుండె జబ్బులు రావటానికి సహకరిస్తాయని ఆల్కహాల్ వల్ల కాలేయం దెబ్బతిం టుందని ప్రజలు వీటన్నిటినీ పాటిస్తూ కొన్ని రకాల హెల్త్ చెకప్ లు చేయించుకోవడం చాలా అవసర మని వీటిలో ముఖ్యమైనవి రక్త పోటు, కొలెస్ట్రాల్ ,మధుమేహం, వంటివి అలాగే వివిధ రకాల క్యాన్సర్ స్కానింగ్ లు చేయించు కోవాలని తగిన సమయానికి టీకాల్ని వేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో సిహెచ్ఓ ఎస్వి రమణ హెల్త్ సూపర్వైజర్లు సత్యవతి .శర్మ.కెవి భవాని సీనియర్ సీనియర్ అసిస్టెంట్ మురళి.ఎం ఎల్ హెచ్ పి లు సునీత.సంధ్య తోపాటు వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు రహదారి కల్పించాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 7(మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని మార్కెట్ సమీపంలో ఉన్న భూములకు రహదారి కల్పించాలని రైతులు సోమవారం గ్రీవెన్స్లో తహసీల్దార్ ఆకుల స లోచనారాణికి వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా తాము వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నామని, అయితే ఇటీవల మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ పనులు సందర్భంగా మాకు రహదారి లేకుండా చేశారని, దీనివలన తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. అలాగే మా జిరాయితీ భూములను కూడా ఆక్రవి న్ంచి పనులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయమై గ్రామంలో ఉన్న సర్పంచ్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని, దీనిపై సమగ్రమైన సర్వేచేసి తమకు రహదారి సౌకర్యం కల్పించాలని మూడడ్ల అప్పలనాయుడు, వంగపండు సూర్యనారాయణ, మూడడ్ల పైడితల్లి, కొల్లి అప్పలనాయుడు తదితరులు కోరారు. దీనిపై తహసీల్దార్ మాట్లాడ ఎతూ విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారు.

## రైతులు సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్):** జియ్యమ్మ వలసమండలం లోని కన్నపు దొర వలస గ్రామం లో గ్రామ సర్పంచ్ రెడ్డి పార్వతి అధ్యక్ష తన వ్యవసాయ కార్య చరణ ప్రణాళిక సర్వే గురుంచి గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులు ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయం చేయడం పెను భారంగా మారుతున్న పరిస్థితులలో తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలో, ఎక్కువ దిగుబడులు సాధించడం, మార్కెట్ పరిస్థితిని బట్టి పంటలు పండించడం వలన రైతులు ఆర్థిక సుస్థిర ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. 2025 వ్యవసాయ కార్య చరణ ప్రణాళిక సర్వే చేయటానికి వ్యవసాయ అనుసంధాన సంస్థలు అన్ని కలిసి కట్టుగా పని చేయడం వలన ఉత్తమమైన ఫలితాలు సాధించడం జరుగుతుందని, 365రోజులు భూమిని కప్పివుంచే విదంగా పలు పంటలు వేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతు సేవా కేంద్రంలోని పచ్చిరొట్ట ఎరువులు సబ్సిడీపై లభించడం వలన అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో రైతులు అందరూ ముందుగా విత్తనాలకు ఇండెంట్ పెట్టుకోవాలని, తమకు వున్న మొత్తం పూర్తిస్థాయి విస్తీర్ణం లో అన్ని రకాల విత్తనాలు ఒక ఎకరాకు పది నుంచి పదిహేను కేజీలు తొలకరి వర్షాలకు ముందుగా వేసుకోవడం వల్ల ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల సూక్ష్మ, స్థూల పోషకాలు లభించడం వలన రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందని, ప్రకృతి వ్యవసాయంలో మహిళలు పాత్ర ఎక్కువగా ఉండడం అభినందించ దగ్గ విషయమని.గ్రామంలో పెద్దలు, రైతులతో కలిసి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాలు గురించి ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పి.కుమారి, ఎన్ ఎఫ్ ఏ గొళ్ళు అన్న పూర్ణ, వి ఏ ఏ ప్రియాంక , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లత ,జగదీశ్వరి, పార్వతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో నాటు సారా స్థావారాలపై దాడులు



**పార్వతీపురం, ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :** ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లాలోని బొత్తడాపల్లి, జయకోటా, రేవటిగూడ, వేపవలస, కుట్రుబంకిడి గ్రామాల్లో జరిపిన మెరుపుదాడిలో భారీగా ఎఫ్ వాష్, నాటు సారా పట్టుబడినట్లు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాధుడు వెల్లడించారు. నాటు సారా నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కింద సోమవారం ఒడిశా రాష్ట్రంలోని పలు గ్రామాల్లో అంతర్రాష్ట్ర దాడి చేసినట్లు చెప్పారు. ఇందుకు ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ శాఖలు పూర్తి సహాయ సహకారాలు అందించి ఆపరేషన్ ను విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్లో పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖలకు చెందిన మొత్తం 71 మంది సిబ్బంది విశేషంగా పాల్గొన్నట్లు తెలిపారు. పార్వతీపురం జిల్లా పోలీస్ శాఖ ఈ దాడిలో కీలకపాత్ర పోషించడమే కాక, ఎఫ్ వాష్ గుర్తింపు కోసం అత్యాధునికంగా డ్రోన్ సహాయాన్ని అందించడం ద్వారా ఈ ఆపరేషన్ విజయవంతంగా సాగేందుకు అమూల్యమైన తోడ్పాటు అందించిందని వివరించారు. దాడిలో మొత్తం 11,700 లీటర్ల ఎఫ్ వాష్ 60 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎఫ్ వాష్ ను ధ్వంసం చేశామన్నారు. ఇటువంటి దాడులను ప్రతీ పదిహేను రోజులకొకసారి ప్రణాళికతో అమలు చేస్తామని, నవోదయం 2.0 లక్ష్యాలను సాధించేందుకు దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ దాడికి సహకరించిన పార్వతీపురం ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి, ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నాటుసారా నిర్మూలనపై పూర్తి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ పోరాటంలో ప్రజల సహకారం, అవగాహన అత్యంత అవసరమని, ప్రజలు తమ ప్రాంతాల్లో నాటుసారా లేదా దాని తయారీ సంబంధిత సమాచారం ఉన్నచో, సమీప ఎక్సైజ్ స్టేషన్ లో గాని లేదా 14405 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. పార్వతీపురం ,పాలకొండ, సాలూరు ప్రాంతాలకు ఒడిశా రాష్ట్రం నుంచి నాటుసారా అక్రమంగా తరలింపు జరుగుతున్న నేపథ్యంలో, ఈ దాడి ఆ ప్రవాహాన్ని అడ్డుకునే దిశగా ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఈ దాడిలో ధ్వంసం చేయబడిన, స్వాధీనం చేయబడిన నిషిద్ధ సరుకులకు బాధ్యులైన వ్యక్తులను తదుపరి విచారణలో గుర్తించి, వారిపై సంబంధిత నేరాల కింద కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

అదేవిధంగా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నిషిద్ధ నాటు సారా తయారీదారులు నల్ల బెల్లం సరఫరాదారులపై కూడా దర్యాప్తు చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జీవన్ కిషోర్ వెల్లండించారు. పార్వతీపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ కె.సురేష్ ఇటువంటి అంత:రాష్ట్ర దాడులు నాటుసారా ప్రవాహాన్ని అడ్డుకునేందుకు ఎంతో అవసరమని తెలిపారు. నాటు సారా ప్రజారోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని, కావున కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాధుడు పర్యవేక్షణలో, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.జీవన్ కిషోర్, ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ శాఖ సహకారంతో ఈ ఆపరేషన్ కి నాయకత్వం వహించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**గరుగుబిల్లి, ఏప్రిల్ 7,మేజర్ న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. అనంత రం జరిగిన సమావేశంలో డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏప్రిల్ ఏడో తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించు కోవాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రజలను ప్రభావితం చేసే అనేక ఆరోగ్య సమస్యలపై అవగా హన పెంచేందుకు ఆరోగ్య దినోత్సవ మును కేటాయించడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని జీవన నాణ్యత ను పెంచుకోవాలని చెప్పటమే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాల నుకుంటే ఖచ్చితంగా కొన్ని జీవన శైలి పద్ధతులు పాటించాలని, శరీరంలో తగినంత నీరు ఉంటేనే కెరియర్ పనితీరు సక్రమంగా ఉంటుందని, ఆక్సిజన్ అందేలా నీరు సహకరిస్తుందని శరీరంలో నీరు తగ్గితే ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. సమతుల భోజనాన్ని ప్రతి పూట తినాలని, తినే భోజనంలో ప్రోటీన్లు ఫైబర్ ఐరన్ ఆరోగ్యకరమైన కొవ్వు విటమిన్లు ఖనిజాలు అన్నీ ఉండేలా చూసు కోవాలని, పండ్లు కూరగాయలు తృణధాన్యాలు కోడిగుడ్లు, చికెన్ వంటివి తింటే అన్ని రకాల పోష కాలు శరీరానికి అందుతాయన్నారు. ఎముకలు కండరాలు బలంగా ఉండాలంటే ఎంతో కొంత శారీరక శ్రమ చేయాలని, శారీరక శ్రమ చేయ డం వల్ల మానసిక స్థితి కూడా మెరుగుపరచు కోవచ్చు,గుండె ఆరో గ్యాన్ని కాపాడుకోవచ్చు, ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, బరువు పెరగ కుండా నియంత్రణలో ఉంచు కోవచ్చునని తెలిపారు. ధూమపానం వల్ల ప్రమాదకరమైన రసాయనాలు విడుదలవుతాయని, అవి శరీరంలో చేరి ఊపిరితిత్తుల క్యాన్సర్ శ్వాస కోస సమస్యలు, గుండె జబ్బులు రావటానికి సహకరిస్తాయని ఆల్కహాల్ వల్ల కాలేయం దెబ్బతిం టుందని ప్రజలు వీటన్నిటినీ పాటిస్తూ కొన్ని రకాల హెల్త్ చెకప్ లు చేయించుకోవడం చాలా అవసర మని వీటిలో ముఖ్యమైనవి రక్త పోటు, కొలెస్ట్రాల్ ,మధుమేహం, వంటివి అలాగే వివిధ రకాల క్యాన్సర్ స్కానింగ్ లు చేయించు కోవాలని తగిన సమయానికి టీకాల్ని వేసుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో సూపర్వైజర్లు, చిన్నమ్మి, రవణమ్మ, చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజయరావు,ప్రసాద్, వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




## మెలియాపుట్టిలో ఐటీడీఏ మంజూరు చేయాలి

మెలియాపుట్టి. ఏప్రిల్ 7. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండల కేంద్రంలో ఐటీడీఏ మంజూరు చేయాలని పలువురు సిఐటియు నాయకులు కోరారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి.పాపారావుకు , ఎంపీడీవో పీ. నరసింహ ప్రసాద్ కు వారు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ...గిరిజన ప్రాంతాలు అధిక శాతంలో ఉన్న మెలియాపుట్టి మండలంలో ఐటీడీఏ ఏర్పాటు చేయడం ద్వారా అనేక గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతాయని , గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. కొండ జక్కర గిరిజన గ్రామాలలో కి రాకుండా డ్రైనేజీలు నిర్మించాలన్నారు. 200 6 అటవి హక్కు చట్టం ప్రకారం గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలిచ్చి పాసు బుక్కులు వెంటనే ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు.2014 నుండి2019 వరకు మంజూరైన ఇండ్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీడి.పీక్కలకు బస్తా 1600 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించి ఆర్ఎస్కే ల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. గిరిజన గ్రామాలకు జలజీవన్ పథకము ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు ప్రసాదరావు, కే.సూరయ్య గిరిజన నాయకులు ఉన్నారు.

## తీవ్ర విషాదంలో కింజరాపు కుటుంబం

**మాజీ దివంగత నేత ఎమ్మెల్యే కృష్ణమూర్తి భార్య మృతి..**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం**

**మంత్రి అచ్చెన్నాయుడు కు ఆమె స్వయాన పెద్దమ్మ..**



శ్రీకాకుళం/కోటబొమ్మాళి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్:కింజరాపు కుటుంబం ఇంట తీవ్ర విషాదం నెలకొంది. మంత్రి అచ్చెన్నాయుడు పెద్దమ్మ శ్రీమతి శార్వాణి ఇవాళ కన్నుమూశారు. ఆమె ప్రస్తుతం విశాఖ కేంద్రంగా ఉంటూ వృద్ధాప్య కారణాల రీత్యా తుది శ్వాస విడిచారు. దీంతో మంత్రి అచ్చెన్నాయుడు ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అంతా నిమ్మాడకు చేరుకుని, ఆమె అంత్యక్రియలలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. . శర్వాణి భర్త, మాజీ దివంగత నేత ఎమ్మెల్యే కింజరాపు కృష్ణమూర్తి నాయుడు అచ్చెన్నాయుడు స్వయాన పెదనాన్న. నెహ్రూకు వ్యతిరేకంగా చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ ) స్థాపించిన స్వతంత్ర పార్టీ తరఫున ఆయన ఆ..రోజులలో హరిశ్చంద్ర పురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. కాగా శర్వాణి మరణ వార్తతో కింజరాపు కుటుంబంలో ఇవాళ విషాద ఛాయలు నిండి ఉన్నాయి. హరిశ్చంద్రపురం మాజీ శాసన సభ్యులు, మంత్రి అచ్చెన్నాయుడు కు పెద్దనాన్న కింజరాపు కృష్ణమూర్తి నాయుడు జీవన సహచరి శర్వాణి (85) వృద్ధాప్య కారణాల రీత్యా కన్ను మూశారు. ఆమె మృతికి వ్యవసాయ శాఖామాత్యులు అచ్చెన్నాయుడు నివాళులు అర్పించారు. ప్రస్తుతం వీరు..తమ కుమారుడు రీజనల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ - ఎలక్ట్రికల్ (ట్రాన్స్ కో - ఉత్తరాంధ్ర పరిధి) కింజరాపు రామకృష్ణ ప్రసాద్ వద్ద విశాఖ కేంద్రంగా ఉంటున్నారు. నిమ్మాడ (స్వగ్రామం)లో అంత్య క్రియలు జరిగాయి. ఆమె మృతి వార్త వినగానే మంత్రి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. పార్థివ దేహానికి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఓ ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులు ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కాగా.. 1967లో స్వతంత్ర పార్టీ తరఫున హరిశ్చంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే గా కింజరాపు కృష్ణమూర్తి నాయుడు పనిచేశారు. కృష్ణమూర్తి నాయుడు, వెంకట్రాములు, దాలినాయుడు, విశ్వనాథం. నలుగురు అన్నదమ్ములు. వీరిలో దాలినాయుడు మంత్రి అచ్చెన్నాయుడు తండ్రి.

# ధర్మానికి ప్రతి రూపము శ్రీ రాముడు

## సింహాచలం లో శ్రీ రామ నవమి మహోత్సవాలు-అన్న సమారాధన కి రూ 15 వేలు అందించిన గంట్ల

సింహాచలం, ఏప్రిల్ 6సింహాచలం అప్పన్న పాదాల చెంత వెలసి ఉన్న అడవి వరం గ్రామం లో శ్రీ రామ నవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవం గా నిర్వహించారు..కొండ దిగువన కోమటి వీధి లో ఉన్న పురాతన శ్రీ సీతా రామాలయం లో సీతా రాములు కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు.. సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు దంపతులు పాల్గొని సీతా రాములు ను దర్శించు కున్నారు. అలాగే చాకి రేవు కొండ వద్ద శ్రీ సీతా రాముల కల్యాణము లో స్వామి, అమ్మ వారిని శ్రీను బాబు దంపతులు దర్శించు కున్నారు..95 వార్డ్ గొల్లవిల్లివానిపాలెం లో శ్రీ సీతారాములను దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ లుగంట్ల శ్రీను బాబు దంపతులు ను సాదరము గా స్వాగతించి సత్కరించారు..అన్న దానము కు 15 వేలు విరాళమ కోమటి వీధి లో అన్నసమారాధన కురూ, 11 వేలు, చాకి రేవు కొండవద్ద మూడు వేలు,వేరే ప్రాంతం లో మరి కొంత మొత్తం విరాళాలు అందించారు..ధర్మానికి ప్రతి రూపము... శ్రీ రాముడుధర్మమే గొప్పదని, ఏ గొప్ప గుణం గురించి చెప్పాలన్నా శ్రీరాముడినే ప్రతిరూపంగా చూపిస్తుంది మన భారతీయ సమాజం అని ఇచ్చిన మాటకు కట్టుబడి జనరంజక పాలన సాగించిన గొప్ప ప్రజాపాలకుడు శ్రీరాముడు అని గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు..హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం, కష్టంలో కలిసి నడవాలన్నది సీతతత్వం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ధర్మ సంస్థాపన, లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకోర్చిన శ్రీ సీతారాములు ఎప్పటికి మనందరికీ ఆదర్శం అని అందరికీ ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని తెలియజేసారు.ఆదర్శ మూర్తుల చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ పర్వదినాన్ని,



రాములవారి కళ్యాణాన్ని దేశవ్యాప్తంగా వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ధర్మం, సత్యం, ప్రేమ, సంతోషాలతో కూడిన జీవన విధానానికి శ్రీరాముడు ఆదర్శమని సీతారాముల దీవెనలతో అన్నీ శుభాలు కలగాలని భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని శ్రీను బాబు ఆకాంక్షించారు

## ప్రజా చైతన్య యాత్రలో భాగంగా జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద సి. పి. ఏం. పార్టీ భారీ నిరసన




భీమునిపట్నం, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా జీవీఎంసీ జోనల్ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ భారీ నిరసన ధర్నాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ 78వ కార్పొరేటర్ డాక్టర్ గంగారావు మాట్లాడుతూ జీవీఎంసీ జోన్ భీమిలి జోన్ పరిధిలో 1 2 వార్డుల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా ఒకటి రెండు వార్డుల మధ్యల జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న బాలాజీ నగర్ , ఈతపేటలో సెల్ టవర్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, వెంటనే ప్రయత్నాలు విరమించి నిర్మాణానికి ఇచ్చిన పర్మిషన్ రద్దు చేయాలని అక్కడ సెల్ టవర్ నిర్మాణం అయితే నివాస ప్రాంతాలైన చుట్టూ ఉన్న ప్రజలకి అనేక అనారోగ్యాలు వస్తాయని ముఖ్యంగా రేడియేషన్ కిడ్నీ ఫెయిల్యూర్స్ మతిభ్రమించడం లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాబట్టి టవర్ పర్మిషన్ రద్దు చేయాలని ప్రజలు అనుమతి లేనిదే టవర్ నిర్మాణం ఎలా చేపడతారు డాక్టర్ గంగారావు అధికారులని నిలదీశారు. సిపిఎం పార్టీ భీమిలి జోన్ కార్యదర్శి మూర్తి మాట్లాడుతూ బాలాజీ నగర్ లో వాటర్ ప్రాబ్లం ఉందని దార చిన్నగా వస్తుందని, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అలాగే కొండపేట పంప్ హౌస్ దగ్గర కొండవాలు ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అక్కడ రోడ్డు లేకపోవడం వల్ల వృద్ధులు వికలాంగులు అనేక అవస్థలు మహిళలు అనేక అవస్థలు పడుతున్నారని ముఖ్యంగా జగనన్న కాలనీ ఇల్లు కోసం అప్పుడు ప్రభుత్వం ప్రజల దగ్గర 35 వేల రూపాయలు వసూలు చేసిందని ఇంతవరకు బాధితులకు ఇల్లు కేటాయించలేదని తక్షణమే ఇల్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తగరపువలస ప్రైవేట్ మార్కెట్ ఎదురుగా డ్రివేడర్ ఎత్తు తగ్గించాలని, మెయిన్ రోడ్డు మధ్యలో డివైడర్ ఎత్తుగా ఉండడం వల్ల వృద్ధులు మహిళలు వికలాంగులు రోడ్డు అవతల వైపు నుంచి ఇవతల వైపికి దాటి రావడం చాలా ఇబ్బందిగా ఉందని! పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్. అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు, పంపాను సూర్యనారాయణ, రీస్ నర్సింగరావు, రీస్ చిన్నారావు నేరల శ్రీను, మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలను కొనియాడిన పౌర సంక్షేమ సంఘం సభ్యులు

మధురవాడ . ఏప్రిల్7పౌర సంక్షేమ సంఘం సభ్యులు పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది సిఐ బాలకృష్ణ, ఎస్ఐ భాస్కర్ మరియు కానిస్టేబుల్ లను సత్కరించారు. వివరాల్లోకెళ్తే మారికి వలస వద్ద మహిళ ఆత్మహత్య ప్రయత్నాన్ని అరికట్టడంలో మరియు జంట హత్యాయత్నం కేసులోనూ పీఎం పాలెం పోలీస్ సిబ్బంది ఎంతోచాకంగా వ్యవహరించి బాధితులను కాపాడడంలో చూపిన చొరవపై పౌర సంక్షేమ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందిని అభినందనలతో పాటు చిరు సత్కారం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎల్ ఎస్






నాయుడు అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాష్ సభ్యులు నాగోతి శివాజీ బైపిల్ల సతీషు పాపారావు దివ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఏ సమస్యకైనా సహాయ సహకారాలు అందించడంలో పౌర సంక్షేమ సంఘం ముందుఉంటుందని తెలియజేశారు.



## ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలి : సీనియర్ మెడికల్ అధికారి వెంకటలక్ష్మి

శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించాలని సీనియర్ మెడికల్ అధికారి వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆరోగ్యం మనిషికి గొప్ప వరంనీ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాని విలువ తెలుస్తుంది అన్నారు. సరైన వయసులో వివాహం సంతోషానికి నిలయమన్నారు. ఆసుపత్రి ప్రసవాలు తల్లి బిడ్డలకు ఆనందమన్నారు. ఆడబిడ్డకు 21, మగ బిడ్డకు 25 సంవత్సరాలు వివాహ వైస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే గర్భిణీ తనిఖీలు చేయించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ పువ్వల సుజాత, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ విజయలక్ష్మి, ఆశాలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

### నూతన రహదారి పనుల ప్రారంభించిన నాయకులు



మెలియాపుట్టి. ఏప్రిల్ 7. మేజర్ న్యూస్. ఎంతో కాలంగా రహదారి సౌకర్యం లేక అవస్థలు పడిన దుర్భలాపురం గ్రామస్తుల సమస్య మరి కొద్ది రోజుల్లో తీరనుంది. మెలియాపుట్టి మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామం నుంచి దుర్భలాపురం గ్రామం వరకు బిటి రహదారి నిర్మాణానికి సర్పంచ్ ప్రతినిధి మాలతి శ్రీధర్ పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సహకారంతో ఉపాధి హామీ పథకం ద్వారా 80 లక్షల రూపాయలతో బిటీ రహదారి నిర్మాణ పనులు చేయడం జరుగుతోందన్నారు. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. బిటి రహదారి మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే ఎంజీఆర్ కు పెద్దపద్మాపురం, దుర్భలాపురం ,మాకనపల్లి గ్రామస్తులు కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు,, తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం గొప్ప విషయం: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్: ఉచిత వైద్య శిబిరాలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం గొప్ప విషయం అని అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురంలో హా టకేశ్వర కళావేదిక నందు ఉచిత వైద్య క్యాన్సర్ శాస్త్ర చి కిత్సలు, రక్తం శిబిరంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఎక్కువగా ప్రజల్లో క్యాన్సర్ వ్యాధి వ్యాపిస్తుందని అందువల్ల ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించుకోవాలని నియోజకవర్గంలో మరిన్ని, ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏబి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనరల్ చెకప్, బీపీ షుగర్, కళ్ళు, దంతాలు , గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు , ఉప సర్పంచ్ కుంచాల ఆదినారాయణ మాజీ సర్పంచ్ గుండమోహన్ రావు కార్యకర్తలు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన - కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

పోలాకి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : పోలాకి మండలం డోల పంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 6 కోట్ల అంచనా వ్యయంతో 6 కిలోమీటర్లు బీటీ రోడ్డు పనులు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి తో కలసి పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లగా ఆ ప్రాంత ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పోలాకి మండలం, డోల పంచాయతీలో డోల నుండి జోన్నాం వరకు బి.టి రోడ్డు, జోన్నాం నుండి వనిత మండలం వరకు బిట్-1,బిట్-2 బి.టి.రోడ్డు నిర్మాణం ప్రారంభించారు.అనంతరం కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా చర్యలు చేపడుతున్నారని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు



అందజేయడమే ప్రధాన లక్ష్యని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రతీది అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంచండి : మండల విద్యాశాఖ అధికారులు.



నరసన్నపేట ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు సమావేశాన్ని మండల పరిషత్ సమావేశ మందిరం నందు మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాద దాలినాయుడు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన పల అంశాలపై చర్చించారు. ప్రతి పాఠశాలలోనూ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న విద్య అభివృద్ధి పథకాలను వివరించి విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులను ఒప్పించాలని ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ అవుట్లులను వెంటనే తొలగించాలని, ప్రభుత్వవిద్యాశాఖ అన్ని రకాల ఉత్తర్వులను ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాటించి ప్రభుత్వం పాఠశాలల పూర్వ వైభవానికి కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వివరించి, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు తరలించాలని, పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పని చేయాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు అందరు పాల్గొన్నారు. సోమవారం కోమర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి పేడాద దాలినాయుడు ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను ఉపాధ్యాయుల నిర్వహించారు.

## ఆదివాసీ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించండి




### తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా

కొత్తూరు ఏప్రిల్ 08(మేజర్ న్యూస్) ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించా రు. ఈ సందర్భంగా గిరిజనసంఘం నేతలు,సమస్యలు పరిష్కరించాల ని కోరుతూ తహసీల్దార్ రవి చంద్ర కు వినతి పత్రం అందజేశారు. అనంతరం గిరిజన నేతలు సిర్ల ప్రసాద్,జనార్ధన్, మొఖలింగం మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ లేక పోవడం గిరిజనులు అభివృద్ధి నిలిచి పోయిందని, తక్షణమే ఐటీడీఏ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిపిన సర్వేలో అనేక ఆదివాసీ గిరిజన గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని వెల్లడైందని వారు తెలిపారు.ఈ సర్వేలో గిరిజన గ్రామాల్లో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగు లోనికి వచ్చాయని వారు వెళ్ళ డించారు. విద్య, వైద్యం, అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహారంసక్రమంగా అందడం లేదని సర్వేలో వెళ్ళాడైనట్లు తెలిపారు.గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేక పలు ఇబ్బందులు పడుతున్నారని, శివారు గిరిజన గ్రామాలకు రోడ్లు లేవని, అధికార్లు, ప్రజాప్రతినిధులు దృష్టి కి తీసుకొని వెళ్ళినా పట్టించుకోవడం లేదని సర్వే లో వెళ్ళ డైనట్లు వారు తెలిపారు.ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో భూ ఆక్రమణలు ఎక్కువ జరుగుతున్నాయని , ఎదిరించిన గిరిజనుల పై అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అభివృద్ధి కి చర్యలు చే పట్టాలని,లేదందంటే పోరాటలకు సిద్ధం కావాలని సిర్ల ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్,సవర ధర్మరావు, శివదుర్గారావు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను వినియోగించుకోండి

శ్రీకాకుళం, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:"జిల్లా ప్రజలందరికీ ఆధార్ సేవలు సులభంగా అందించేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను అమలు చేస్తోంది" అని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, "జిల్లాలోని 732 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతి ఐదు సచివాలయాలకు ఒక ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు 146 ఆధార్ కిట్లు అందుబాటులోకి తీసుకువచ్చాం" అని వివరించారు. ఇంకా 37 కేంద్రాలు ఈ నెలాఖరుకు అందుబాటులోకి రానున్నాయిఆధార్‌కు సంబంధించిన కొత్త కార్డు నమోదు, డాక్యుమెంట్ అప్‌డేట్, 5 నుండి 7 సంవత్సరాలు మరియు 15 నుండి 17 సంవత్సరాల వయసుగలవారి మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఈ ఆధార్ కేంద్రాల్లో లభ్యమవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు."ప్రజల సౌలభ్యార్థం ప్రతి నెలలో 8 రోజుల పాటు గ్రామ వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో క్యాంప్ మోడ్‌లో ఆధార్ సేవలు అందిస్తున్నారు. అవసరమున్న ప్రాంతాలను గుర్తించి సంబంధిత సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయి. ప్రజలు తమ పరిధిలో క్యాంప్ ఎప్పుడు జరుగుతుందో సచివాలయాలను సంప్రదించి, ఈ సేవలను వినియోగించుకోవాలి" అని సూచించారు"ముఖ్యంగా ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తమ జనన తేదీ వివరాలతో సమీప ఆధార్ కేంద్రాన్ని సంప్రదించి ఆధార్ నమోదు చేయించుకోవాలి" అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలను కోరారు.

# జాతీయ సమైక్యతే లక్ష్యం

**-ఆహుతులను అలరించిన ఇంద్రజాలం**



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

జాతీయ సమైక్యతే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అదే స్ఫూర్తితో ఇంద్రజాల ప్రదర్శనలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అపర ఆంధ్ర సర్కార్ మాంత్రిక రాజా బేతా శ్రీనివాసరాజు అన్నారు. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో జాతీయ సమైక్యత కోసం ఆదివారం రాత్రి ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమ సమన్వయకర్త, జర్నలిస్టు సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో ఎన్నో భాషలు, మతాలు, కులాలు ఉన్నప్పటికీ దేశం కోసం ఒక్కటి కావడమే లక్ష్యంగా మేజికల్ ఒడిసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సువ్వారి నేతాజీ, సీనియర్ రంగ స్థల కళాకారులు ధనుంజయ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీనివాస్ రాజు, వేణుగోపాల్ సత్కరించారు. సుమారు మూడుగంటల సేపు నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శనలో జాతీయ సమైక్యతకు దోహదం చేసే అంశాల గురించి చర్చించారు. ఇంద్రజాల ప్రదర్శన ఆహుతులను అలరించింది.

# నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం

**-ఏర్పాట్లు పూర్తిచేసిన విద్యుత్ శాఖ అధికారులు**




ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం ( క్యాంప్ కోర్ట్ ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస పట్టణం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న తొగరాం సెక్షన్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కన్స్యూమర్ గ్రీవెన్స్ స్ ఫోరం చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వినియోగదారులకు విద్యుత్ పై ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తెలియజేసి పరిష్కారం పొందగలరని సూచించారు. క్యాంపు కోర్టు కార్యక్రమం అనంతరం ఆమదాలవలస మండలం తొగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్యాంపు కోర్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



భీమునిపట్నం, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంబంధిత సంస్థల సహకారంతో ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవంగా 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించిందని 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారని,ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని వివిధ ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రజా ఆరోగ్య సమస్యలపై ఆసక్తితో వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన ఎనిమిది అధికారిక ప్రపంచ ఆరోగ్య ప్రచారాలలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం, ప్రపంచ రోగనిరోధక వారోత్సవం, ప్రపంచ మలేరియా దినోత్సవం, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం, ప్రపంచ రక్తదాత దినోత్సవం, ప్రపంచ హెపటైటిస్ దినోత్సవంతో పాటు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని కూడా చేర్చారని స్థానిక ఒకటవ వార్డు, జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు తెలియజేశారు. రెండవ తరగతి విద్యార్థులతో కలిసి నినాదాలు, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యం మనిషికి గొప్ప వరమని అనారోగ్యంతో బాధపడుతున్న వారికే దాని విలువ తెలుస్తుందని నినదించారు.



## 47వ వార్డులో 48 లక్షల వ్యాయంతో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

అక్కయ్యపాలెం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో 47వ వార్డు సంజీవ కాలనీ2 లో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు 47 వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి చేతుల మీదగా సుమారు 48 లక్షల వ్యయంతో కూడిన నూతనంగా రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ఒకటి పైన రెండో ఫ్లోర్, మరొకటి గ్రౌండ్ ఫ్లోర్ కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగినది. ఈ రెండు కమ్యూనిటీ హాల్స్ ఎమ్మెల్యే , కార్పొరేటర్ చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫణి, మోసెస్, రాజారావు, అరుణ్, అరుణమ్మ, మహేష్, ఆదిలక్ష్మి, ఏడుకొండలు, శ్రీను, శంకర్, గ్రామ ప్రెసిడెంట్లు, రాఘవులు, జగజ్జీవన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

భీమునిపట్నం, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంబంధిత సంస్థల సహకారంతో ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవంగా 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించిందని 1950 నుండి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించిందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారని,ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని వివిధ ప్రభుత్వాలు, %అ%ప్రభుత్వేతర సంస్థలు ప్రజా ఆరోగ్య సమస్యలపై ఆసక్తితో వివిధ కార్యకలాపాలను నిర్వహిస్తారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన ఎనిమిది అధికారిక ప్రపంచ ఆరోగ్య ప్రచారాలలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం, ప్రపంచ రోగనిరోధక వారోత్సవం, ప్రపంచ మలేరియా దినోత్సవం, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం, ప్రపంచ రక్తదాత దినోత్సవం, ప్రపంచ హెపటైటిస్ దినోత్సవంతో పాటు ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని కూడా చేర్చారని స్థానిక ఒకటవ వార్డు, జి.వి.యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు తెలియజేశారు. రెండవ తరగతి విద్యార్థులతో కలిసి నినాదాలు, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యం మనిషికి గొప్ప వరమని అనారోగ్యంతో బాధపడుతున్న వారికే దాని విలువ తెలుస్తుందని నినదించారు.

## మంగళవరపు పేటలో ఉపాధి హామీ పథకం పనులు



మునగపాక ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ మండలంలో పాటిపల్లి గ్రామంలో మంగళవారుపేట లో సర్పంచ్ శ్రీమతి ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్పనులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించటం, గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయడమే మా ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, గ్రామానికి అవసరమైన ప్రాధాన్య పనులను ప్రారంభించాము.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బీశెట్టి గంగునాయుడు, వార్డు సభ్యులు ఎల్లపు వెంకట్, ఆడారి లీలావతి, ఆడారి రామకృష్ణ, కూటమి నాయకులు మొల్లేటి సత్యనారాయణ, ఆడారి అబ్బైనాయుడు, ఆడారి జగన్నాథరావు, బీశెట్టి లక్ష్మణరావు, గోల్లవెల్లి త్రిమూర్తులు, బీశెట్టి అప్పలనాయుడు గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏప్రిల్ 11న కలెక్టర్ కార్యాలయాలు వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో బిసి ల సమరభేరి.

## నర్సీపట్నంలో పోస్టర్లు ఆవిష్కరణ




నర్సీపట్నం, ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ :

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 11న నిర్వహించనున్న బీసీ సమరభేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నర్సీపట్నంలో ఆవిష్కరించారు. స్థానిక బహుజన కార్యాలయంలో ఈ పోస్టర్‌ను బీఎస్పీ పార్టీ ఇన్‌చార్జ్ బహుజన బొట్టా నాగరాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీసీల జనాభా 52 శాతం ఉంటేను, ప్రభుత్వ కులగణన ప్రకారం వారిని అన్ని రంగాల్లో విద్య,ఉద్యోగం,ఉపాధి, రాజకీయాల్లో న్యాయమైన రిజర్వేషన్లతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 11న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద బీఎస్పీ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బీసీ సమరభేరి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిందని గర్వపడుతూ, వాస్తవానికి వారికి చేసిందేమీ లేదని బొట్టా నాగరాజు ఆరోపించారు. “బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, ఇప్పుడు ఆ విషయంపై నోటి మాట కూడా లేదు. కనీసం కులాల వారీగా జనాభా గణన చేపట్టే ఉద్దేశం కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, బీసీ కులగణనతో పాటు అన్ని కులాల గణన చేపట్టి,జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అన్ని రంగాల్లో అమలు చేయాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ నాయకులు కొల్లి గంగాధర్,సంజీవ్,చిటికెల అప్పలనాయుడు, ఎన్. అప్పారావు, మహేష్,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

మునగపాక ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్నిపురస్కరించుకుని పాఠశాల లో పిల్లలకు అవగాహనా కార్యక్రమములునిర్వహించడమైనది. పిల్లలకుఆరోగ్యంపెంపొందించుటక ు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించడమైనది. కార్యక్రమములో %ూఎజ% వైద్యాధికారిణి డా. విమల గిరి, %జనూ% శ్రీ మతి ఆర్.దేవకాంత, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు , ఇతర వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామములలో, ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య అవగాహనా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. ప్రజలకు, ముఖ్యంగా మాతృ, శిశువుల ఆరోగ్యం పెంపొందించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అనారోగ్య సమస్యలు రాకుండా తీసుకోవలసిన నివారణా చర్యల గూర్చి వివరించారు.

## పొన్నంపేటలో శ్రీరామునికి పట్టాభిషేకం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పొన్నంపేట రామ మందిరంలో సోమవారం రామయ్యకు మహా పట్టాభిషేకం నిర్వహించారు. గ్రామంలో నాలుగు రోజులు పాటు నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు స్వామివారికి పట్టాభిషేకం భక్తిశ్రద్ధలతో జరిపించారు. భద్రాచలంలో శ్రీరామనవమి తర్వాత పట్టాభిషేకం నిర్వహిస్తారు. అదే తరహాలో ఇక్కడ శ్రీరామనవమి పూర్తి చేసి మహా పట్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉత్సవాల ముగింపు రోజున శ్రీరామునికి పట్టాభిషేకం నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి సన్నిదిలో చలివేంద్రం ఏర్పాటు




కోటబొమ్మాళి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో మెయిన్‌రోడ్డుపై ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. రోజురోజులు ఎండలు పెరుగుతున్న దృష్య అమ్మవారికి దర్శించుకొనే భక్తులకు, అలాగే మెయిన్‌రోడ్డులో ప్రయాణించే బాటచారులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 20,851 మంది విద్యార్థులతో 108 సూర్య నమస్కారాలు

అరకులోయ, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో సోమవారం మెగా యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. 5 మండలాల్లోని 41 పాఠశాలల్లో చదువుతున్న 20,581 మంది విద్యార్థినీ, విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించారు. 108 నిమిషాల్లో 108 రకాల సూర్య నమస్కారాల ప్రదర్శనను విద్యార్థినీ,విద్యార్థులు చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటల 45 నిమిషాలకు సూర్య వందనం కార్యక్రమం ప్రారంభమైంది. సుమారు 200 మంది పీడీలు, పీఈటీలు,ఉపాధ్యాయుల పర్యవేక్షణలో, సుమారు 600 మంది పోలీసుల బందోబస్తు మధ్య విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు చేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాసనాల కార్యక్రమాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి ప్రారంభించారు. యోగాసనాల గురువు పతాంజలి శ్రీనివాస్ విద్యార్థినీ, విద్యార్థుల చేత సూర్య నమస్కారాల ప్రదర్శనను చేయించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అరకు లోయలో మొట్టమొదటిసారిగా 108 సూర్య నమస్కారాలు చేపట్టి రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ఇన్చార్జి ప్రాజెక్టు



అధికారి అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు రజనీ, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు,గిరిజన ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, పలువురు సంధ్యారాణి ప్రారంభించారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 600 మంది పోలీసుల బందోబస్తు మధ్య విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 20 వేల ఎనిమిది వందల యాభై ఒక మంది.

# ఉప ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం



## గిరిజనులతో మమేకం

డుంబ్రిగుడ, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:-

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు పెదపాడు గ్రామంలో ఘన న స్వాగతం లభించింది. గిరిజన ఆచార సాంప్రదాయాలు దింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని గిరిజనులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు. గ్రామంలో సమస్యలను గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి 12 అభివృద్ధి పనులు మంజూరు చేశానని ప్రకటించారు. అక్కడ కువి భాషలో మాట్లాడారుఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండబీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

గొలుగొండ ఏప్రిల్ 7 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గల 27 పంచాయితీలు పరిధిలోనికార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం నాడు ఇంటర్వ్యూలు నిర్వహించారు ఈ ఇంటర్వ్యూలకు 27 పంచాయతీ లో పరిధిలోని నుండి 2 16 మంది దరఖాస్తు చేసుకోగా 198 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు హాజరైన వారిలో బీసీలకు 61 కాపులకు 15 ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యారు ఈ ఇంటర్వ్యూలో ఎంపీడీవో మేరీ రోజ్ వారితో పాటు గొలుగొండ స్టేట్ బ్యాంక్ మేనేజర్ కృష్ణా దేవి పేట స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మరియు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి మరియు నాయక బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నారని ఎంపీడీవో రోజ్ మేరీ తెలిపియున్నారు



## ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ వేయించాలి: డాక్టర్ గ్రీష్మ



మెలియాపుట్టి. ఏప్రిల్ 7. మేజర్ న్యూస్....

ప్రతి ఒక్క చిన్నారికి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలని మెలియాపుట్టి పిహెచ్సి వైద్యురాలు గ్రీష్మ అన్నారు. స్థానిక పీహెచ్సీలో పలువురు చిన్నారులకు ఇమ్యూనైజేషన్ వ్యాక్సినేషన్ సోమవారం వేశారు. దీనివల్ల చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, విధిగా వేయించుకోవాలని కోరారు. ప్రతి సోమవారం పీహెచ్సీలో చిన్నారులకు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశా స్వర్ణలత తదితరులు ఉన్నారు.



## 80 లీటర్ల నాటు సారా తో వ్యక్తి అరెస్ట్

మెలియాపుట్టి. జనవరి 7. మేజర్ న్యూస్.....

మెలియాపుట్టి మండలం హడ్డివాడ గిరిజన గ్రామంలో టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా ముమ్మర దాడులు సోమవారం నిర్వహించారు. ఈ ముమ్మర దాడులలో కే .నరసింహ నుండి 80 లీటర్ల నాటు సారా తో పట్టుకున్నారు. అదే విధముగా 450 లీటర్ల బెల్లం ఊటులను ధ్వంసం చేసి డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.. ఆయనను అరెస్టు చేసి జే .ఎఫ్. సి. ఎం కోర్టులో హాజరు పరిచినట్లు టెక్కలి ఎక్సైజ్ సీఐ. ఎస్.కె మీరా సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడులలో టెక్కలి ,పాతపట్నం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే యోగాసనాలు: మంత్రి

అరకులోయ, ఏప్రిల్7, మేజర్ న్యూస్:

గిరిజన విద్యార్థినీ,విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసేందుకే యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి.సంధ్యారాణి తెలిపారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా సూర్యనమస్కారాల కార్యక్రమాన్ని మంత్రి సోమవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి మాట్లాడుతూ యోగాసనాలతో విద్యార్థినీ, విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా ఆత్మస్థైర్యం, ఓర్పు,సహనం, పట్టుదల వంటివి కూడా విద్యార్థుల్లో పెరిగే అవకాశం మెండుగా ఉన్నాయని ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతంలో వేలాదిమంది గిరిజన విద్యార్థులతో యోగాసనాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. అసాధ్యమని భావించే యోగసనాల ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు సుసాధ్యం చేశారన్నారు.108 సూర్య నమస్కారాల కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 13వేల మంది విద్యార్థినీలు, సుమారు 8 వేల మంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెగా యోగసనాల కార్యక్రమం చేపట్టి విజయవంతం చేయడం హర్షనీయమని మంత్రి సంధ్యారాణి చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ రికార్డు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. యోగాసనాల ప్రదర్శన కార్యక్రమానికి లండన్ నుంచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ బృందాన్ని కూడా ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు. గత కొన్ని నెలల క్రితం



మెగా యోగాసనాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకుని విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇచ్చి ఏర్పాట్లపై దృష్టి పెట్టినట్టు ఆయన తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ ఇన్చార్జి పిఓ, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్, టి.డబ్ల్యూ. డిప్యూటీ డైరెక్టర్ రజని,రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ రీజనల్ చైర్మన్ ఎస్.దొన్నదొర,జనసేన రాష్ట్ర స్థాయి నాయకుడు వంపురి.గంగులయ్య, పలువురు అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన - కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



పోలాకి, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్ : పోలాకి మండలం డోల పంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 6 కోట్ల అంచనా వ్యయంతో 6 కిలోమీటర్లు బీటీ రోడ్డు పనులు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, స్థానిక శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి తో కలసి పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లగా ఆ ప్రాంత ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పోలాకి మండలం, డోల పంచాయతీలో డోల నుండి జోన్నాం వరకు బి.టి రోడ్డు, జోన్నాం నుండి వనిత మండలం వరకు బిట్-1,బిట్-2 బి.టి.రోడ్డు నిర్మాణం ప్రారంభించారు.అనంతరం కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా చర్యలు చేపడుతున్నారని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు అందజేయడమే ప్రధాన లక్ష్మని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రతీది అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సారా తయారు కు బెల్లం విక్రయించరాదు

మెలియాపుట్టి. ఏప్రిల్ 7. మేజర్ న్యూస్.

కిరాణా వ్యాపారస్తులు సారా తయారు దారులకు బెల్లం విక్రయించరాదని టెక్కలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ. మీరా సాహెబ్ హెచ్చరించారు. సోమవారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయంలో మెలియాపుట్టి మండలం బెల్లం విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నవోదయ 2.0 కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బెల్లం విక్రయదారులు అధికారులకు సహకరించాలన్నారు. బెల్లం విక్రయించే వారి దగ్గర 100 కేజీల కంటే ఎక్కువ బెల్లం ఉండరాదని తెలిపారు. సారా తో పట్టుబడ్డ వ్యక్తి ఏ కిరాణా షాపులో బెల్లం కొనుగోలు చేసినట్లు తెలిపితే ఆ కిరాణా షాప్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సారా నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ బి పాపారావు, ఎస్సై రమేష్ బాబు, సీనియర్



అసిస్టెంట్ జగన్ మోహన్ రావు, కిరాణా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు


# సారా తయారు కు బెల్లం విక్రయించరాదు

మెలియాపుట్టి. ఏప్రిల్ 7. మేజర్ న్యూస్.

కిరాణా వ్యాపారస్తులు సారా తయారు దారులకు బెల్లం విక్రయించరాదని టెక్కలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ. మీరా సాహెబ్ హెచ్చరించారు. సోమవారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయంలో మెలియాపుట్టి మండలం బెల్లం విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నవోదయ 2.0 కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బెల్లం విక్రయదారులు అధికారులకు సహకరించాలన్నారు. బెల్లం విక్రయించే వారి దగ్గర 100 కేజీల కంటే ఎక్కువ బెల్లం ఉండరాదని తెలిపారు. సారా తో పట్టుబడ్డ వ్యక్తి ఏ కిరాణా షాపులో బెల్లం కొనుగోలు చేసినట్లు తెలిపితే ఆ కిరాణా షాప్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సారా నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తాసిల్దార్ బి పాపారావు, ఎస్సై రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రావు, కిరాణా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే బండారు.

మేజర్ న్యూస్ వి మాడుగుల. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కు డి ఆర్డి ఏ సీ డా ప్ కౌశల్ యువజన ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం మందిరంలో జాబ్ మేళాను ప్రారంభించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతీ యువకులకు ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు ఈ అవకాశాన్ని నిరుద్యోగులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తమ భవిష్యత్తు తీర్చిదిద్దు కోవాల ని సూచించారు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ట్రైనింగ్ పొందిన వారందరికీ మూడు నెలల్లో మాడుగుల ల్లో జాబు మేళాను ఏర్పాటు చేస్తామని అన్నారు ఇందులో సెలెక్ట్ అయిన శిక్షణ పొందిన వారికి వెంటనే ఉద్యోగం అవకాశాలు కల్పిస్తామన్నారు ఇందులో యువతి యువకులు 80 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షులు తాలపు రెడ్డి వెంకట రాజారాం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు గూడూరు దేముడు జాబు రిజిస్ట్రేషన్ మేనేజర్ జే డీ ఎం %ూా% కళ్యాణి మహంతి మేనేజర్ కె లోవరాజు వివిధ కంపెనీల మేనేజర్లు పాల్గొన్నారు

## శారీరక, మానసిక ఆరోగ్యం అభివృద్ధి చేసుకోవాలి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత




కోటబొమ్మాళి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు వారి యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని స్థానిక జూనియర్ సవిల్ కోర్టు న్యాయసేవాసంఘం అద్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. సోమవారం ప్రపంచ అరోగ్య దినోత్సవం సందర్భంగా జూనియర్ కోర్టులో ప్రత్యేక న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. పుట్టిన బిడ్డలకు వెంటనే అందించవలసిన ఆరోగ్య సహాయ సహకారాలు ఆహార పోషక అవసరాలపై అమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధులు ఎల్. శ్రీనివాస్, పి.అర్జునరావు, పి. వాసుదేవరావు, వెంకటరావు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా ప్రశ్నాపత్రాలను స్కూల్ వద్దకే చేర్చాలి

ఆమదాలవలస, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్ష ప్రశ్నాపత్రాలను స్కూల్ పాయింట్ వద్దకే విద్యాశాఖ ఉన్నతాధికారులు చేర్చాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రకటనలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయులు ఉదయానికే పాఠశాలకు చేరుకొని ఆ తర్వాత ఆత్రుతగా పరీక్ష ప్రశ్నాపత్రాలు తీసుకోవడానికి వెళ్లి ఉపాధ్యాయులు ప్రమాదాలకు గురైన సందర్భాలు చాలా చూసేమన్నారు. గతంలో చిత్తూరు జిల్లాలో ఒక ఉపాధ్యాయుడు ప్రశ్నాపత్రాలకు వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురై మృతి చెందిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇటువంటి ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా, ఉపాధ్యాయులే మండల విద్యాశాఖా కార్యాలయాలకు, స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలకు వచ్చి పరీక్షా ప్రశ్నా పత్రాలు తీసుకువెళ్లాలని ఆదేశాలు జారీ చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ పాయింట్ వద్దకే ప్రశ్నాపత్రాలు చేర వేసేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు.



## డాక్టర్ బాలక్రిష్ణకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పరామర్శ.

పలాస,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ బాలక్రిష్ణ తండ్రి మల్లేశ్వరరావు ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి చిన్నబడాం లో గల డాక్టర్ బాలక్రిష్ణ ఇంటికి సోమవారం వెళ్లి పరామర్శించారు.ఆయన మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన మృతికి చింతిస్తూ వారి కుటుంభ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఆయనతో పాటు వైకాపా నాయకులు బోర.బుజ్జి,దుర్గా శంకర్ పండా,సవర సోమేశ్,పోతనపల్లి హరిప్రసాద్,పిచ్చుక అజయ్, శిష్టు గోపి,డొక్కరి దానయ్య యాదవ్ ఉన్నారు.

## గిరిజన మంత్రి సంధ్యారాణికి సాదర స్వాగతం



అరకులోయ,ఏప్రిల్7, మేజర్ న్యూస్:

అరకులోయలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా యోగాసనాల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణికి మాజీ మంత్రి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ సోమవారం సాదరంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి అనంతగిరి మండలం కాశీపట్నం వద్ద మంత్రికి శ్రావణ్ కుమార్ ఘనంగా స్వాగతించారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి గిరిజన సమస్యలను జిసిసి చైర్మన్ తీసుకువెళ్లారు.అనంతగిరి మండల గిరిజనులు మంత్రికి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

## పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన ముద్దాయి అరెస్టు

కశింకోట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్బీ

కశింకోట మండలం నర్సింగబిల్లి పంచాయితీ జంగాల కాలనీకి చెందిన పిల్లి బోయిన బ్యూలా (15) శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ ఉక్కుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ పి. మనోజ్ కుమార్ చెప్పారు. ఎస్సై మనోజ్ కుమార్ అందించిన వివరాలు గా ఉన్నాయి.అదే ప్రాంతానికి చెందిన పెయింటర్ గా పనిచేస్తున్న ఒక యువకుడు తనను ప్రేమిస్తున్నానని తరచూ వేధించడంతో ఆ బాలిక తీవ్రమనస్థాపం చెంది ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తండ్రి వరహాల రావు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారని, ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కశింకోట పోలిస్ స్టేషనులో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుడు ఆచూకీ కోసం పోలీసులు రెండు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టగా, సోమవారం ముద్దాయి అయిన ఒమ్మి జయకృష్ణ అలియాస్ నాని ను ఎస్ఐ పి. మనోజ్ కుమార్ గారు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు 5 అర్జీలు

భీమునిపట్నం, ఏప్రిల్ 07, మేజర్ న్యూస్: భీమిలి జోన్-%×% ,జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంకు 05 అర్జీలు వచ్చినవ ని జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం- 03, ఇంజనీరింగ్ విభాగానికి - 01, యు సి డివిభాగానికి -01 వచ్చినవి.తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని. జోనల్ కమిషనర్ తెలిపారు.

# ప్రజా ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

**ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం సీఎం చంద్రబాబు కు తగదు.**

**మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.**

పలాస,ఏప్రిల్ 07,మేజర్ న్యూస్.

ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు తగదని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆరోపించారు.కాశీబుగ్గ జిఎం ఇ ఎస్టేట్ లో గల ప్రగతిభవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం చంద్రబాబు మాట్లాడిన ప్రెస్ మీట్ లో పేదలకు ఉచితంగా ఏమి చేస్తామని ఎక్కడా చెప్పలేకపోయారన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో విలేజ్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశామని,ప్రతీ పౌరుడు డేటా ఉండాలన్న ఉద్దేశ్యంతో సురక్ష ప్రోజెక్టు ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యంపై సర్వే చేయడం జరిగిందన్నారు.చక్కగా నడుస్తున్న పధకాలను జగన్ పై కక్షసాధింపుగా పక్కన పెట్టేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.నేడు పిపి సెంటర్లు పెడతామని చెబుతున్నారని,మరి ఇప్పుడు ఉన్న 100,200 పడకల ఆసుపత్రులు,పీహెచ్ సీలు సి హెచ్ సి లు మెడికల్ కాలేజిలులా అమ్మేస్తారా,అద్దెకు ఇస్తామని బోర్డులు తగిలిస్తారా అని ప్రశ్నించారు.ఆరోగ్యశ్రీ ను తమ వారు అయిన బడాబాబులుకు కట్టబెట్టి ప్రైవేటుపరం చేయనున్నారని,విద్య, ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని వాటిని ప్రైవేటుపరం చేస్తే మన హక్కుల కోసం బడాబాబులు వద్ద మోకరిల్లేలా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందా,ప్రవేటు వ్యక్తులు కోసం పనిచేస్తుందా అని ప్రశ్నించారు.కరోనా సమయంలో చంద్రబాబు సిఎంగా ఉంటే రాష్ట్రం సర్వనాశనం అయిపోయి ఉండేదని





ఎద్దేవా చేశారు.చంద్రబాబు తమ పాలనపై పునరాలోచన చేసుకోవాలని కోరారు.జగన్ అసమానతలు తొలిగించాలని చూస్తుంటే చంద్రబాబు బడాబాబులు వద్ద ప్రజలను బానిసలుగా చేసి అంటరానితరాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అమరావతిలో మెగామెడిసిటీ కట్టిస్తే రాష్ట్ర ప్రజలందరికి మేలు చేకూరుతుందా,ఎంత మంది రోగులు వెళ్లగలరని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు కట్టబెడితే రోగుల పేర్లు నమోదు చేసే సిబ్బందే వారికి సరిపోరన్నారు. పి.4 మెడల్ అంటే బానిసత్వాన్ని ప్రోత్సహించడమేనన్నారు. గ్రోత్ రేట్ పెరిగిందని చెబుతున్నారని పెరిగితే అదాయం సమకూరితే ఎందుకు సూపర్ సిక్స్ అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఉదయం నుంచి రాత్రి వరకు అప్పు అప్పు అంటూ తిరుగుతున్నారని ఒక్క ఏడాదిలో అత్యధిక అప్పు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.చంద్రన్నభీమా అందిస్తామని మెనిఫెస్టో పెట్టారని కేంద్రంతో చర్చించి ఈ పథకం అమలు అయ్యే విదంగా చూడాలన్నారు. టిడిపి, జనసేన సభ్యత్వం కడితే ఇన్సూరెన్స్ ఇస్తామని బలవంతంగా ప్రజల నుంచి డబ్బులు కట్టించారని ఇది వ్యవస్థీకరణ నేరమన్నారు.హక్కుగా రావాల్సిన స్థితి నుంచి అడుకునే పరిస్థితికి తీసుకువచ్చారని విమర్శించారు.ఆరోగ్యశ్రీ సేవలు తక్షణమే పునరుద్దించాలని, ప్రైవేటీకరణ చేస్తే ఆందోళనలు చేపడతామని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు హెచ్చరించారు

# ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణ

**- శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు**

ఆరిలోవ , ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

తెలుగు భాష మన తల్లి లాంటిది అని తెలుగు భాషను మనమందరం గౌరవించాలని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ముడసర్లోవ ఈస్ట్ పాయింట్ గల్ఫ్ క్లబ్ లో 3వ ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు హాజరై ఆయన చేతుల మీదుగా లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 జనవరి 3 ,4 , 5 తేదీలలో సుమారు 50 ఎకరాలలో గుంటూరు జాతీయ రహదారి, సాయి బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిర్చ్యువల్ సిటీ గ్రౌండ్స్ లో జరిగే మహాసభలకు దేశ విదేశీయుల నుండి తెలుగువారు తో పాటు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి అన్ని రంగాల సినీ ప్రముఖులు , వివిధ రాష్ట్రాల నుండి రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందన్నారు. సుమారుగా 4 లక్షల మందికి పైగా ఈ మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. తెలుగు వాడు అన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ మహాసభలకు హాజరై విజయవంతం చెయ్యడం తెలుగువాడిగా మనందరి బాధ్యత అని



తెలిపారు. తన రాజకీయ జీవితానికి పునాది వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు వారి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ... తెలుగు వాడి గుండె చప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ పుట్టిందని తెలిపారు. అతనితో కలిసి పనిచేయడం తన అదృష్టమని , చిన్నతనములోనే తనకు రాజకీయ భవిష్యత్తుకి పునాది వేసింది స్వర్గీయ ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, పి రామచంద్ర రాజు, వాసిరెడ్డి విద్యాసాగర్, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు , శ్రీనివాస్ చౌదరి, ఎం ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గర్ణికం గ్రామం లో హత్యకు గురైన యువకుడు

రావికమతం ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ : మండలంలో గర్ణికం గ్రామం కళ్యాణ మండపం సమీపంలో ఆదివారం రాత్రి మేడివాడ గ్రామానికి చెందిన కొలిపాక పవన్ కుమార్ 22 దారుణ హత్యకు గురయ్యాడు. దీనికి సంబంధించి కొత్తకోట సీఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడివాడ గ్రామానికి చెందిన పవన్ కుమార్ ఆదివారం తన స్నేహితులతో కలిసి మద్యం సేవించిన నేపథ్యంలో తలెత్తిన వివాదము వలన హత్యకు గురై ఉంటారని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామన్నారు. పవన్ కుమార్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపంచానామ పూర్తి చేసి పోస్టుమార్టంకు తరలించమన్నారు. హత్యకు గురైన పవన్ కుమార్ తో కలిసి మద్యం సేవించిన స్నేహితుల వివరాలు, తలెత్తిన వివాదంపై దర్యాప్తు ముమ్మరం చేసామన్నారు.. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అతి తొందరలోనే హత్య చేసిన స్నేహితుల వివరాలను కనుగొంటామని ధీమా వ్యక్తం చేశారు.. హత్యకు గురైన పవన్ కుమార్ నేర చరిత్రపై రావికమతం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయి ఉందన్నారు. సంఘటన స్థలంలో మద్యం సీసాలతో పాటు 500 రూపాయల కరెన్సీ నోట్లు కూడ పడి ఉన్నందున ఈ కోణంలో కూడా



దర్యాప్తు చేస్తున్నామన్నారు. హత్యకు గురైన పవన్ కుమార్ తన స్నేహితులతో కలిసి చిల్లర దొంగతనాలు చేస్తూ జులాయిగా తిరుగుతారని ఈ క్రమంలోనే 2016లో కేసు నమోదు అయిందని తెలిసింది. మేడివాడ గ్రామ పొలిమేరలో యువతులతో న్యూడ్ డాన్స్ ప్రయత్నాన్ని గ్రామస్తులు తిప్పి కొట్టారని గ్రామములో ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా మొబైల్ ఫోన్ కొనుగోలుకు తన కుమారుడు ఆదివారం రావికమతం వెళ్లారని ఫోన్ కొనుక్కొని ఇంటికి తిరిగి వస్తారనీ ఎదురుచూస్తున్న నేపథ్యంలో రాత్రి 11 గంటల సమయంలో హత్యకు గురైనట్లు పిడుగు లాంటి సమాచారం తనకు అందిందని తండ్రి త్రిమూర్తులు ఘటనా స్థలం వద్ద విలపించారు. రావికమతం ఎస్సై రఘువర్మ , సిబ్బంది , కొత్తకోట సిఐ కోటేశ్వరరావు లు ఆదివారం రాత్రి సంఘటన స్థలం చేరుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం ఉదయం క్లూస్ టీం కూడా చేరుకొని సంఘటన స్థలంలో ఆధారాలు సేకరించింది.

# సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

### పి.జి.ఆర్.ఎస్ కు జిల్లా అధికారులు తప్పక హాజరవ్వాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు హాజరుకావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులు మాత్రమే హాజరుకావాలని, దిగువస్థాయి సిబ్బందికి పంపించకూడదని ఆదేశించారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి



ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులైన అర్జీదారుల నుండి పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి నేరుగా వారి వద్దకు వెళ్లి పిర్యాదులు స్వీకరించారు. అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### లక్ష రూపాయలు జరిమానా

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడి



కశింకోట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

హత్య కేసులో నిందితుడికిజీవిత ఖైదు, లక్ష రూపాయలు జరిమానా అనకాపల్లి పదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి నందనవనం శ్రీవిద్య హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సోమవారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం 2018 జూన్ 8న నిందితుడు శర్వణ్ కుమార్ గణపతి, మృతుడు కన్నన్ మునిరాజు ఇద్దరూ కంటైనర్ లారీలో కశింకోట హైవే సమీపంలోని కాళీ ప్రసాద్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ భోజనం చేసిన తర్వాత మధ్యాహ్నం 2 గంటల సమయంలో మునిరాజు, శర్వణ్ కుమార్ కు కితకితలు పెట్టగా, శర్వణ్ కుమార్ కింద పడిపోయాడు. ఈ ఘటనపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిన తర్వాత లారీ డ్రైవర్లు వారిని విడిపించారు.అనంతరం, మునిరాజు పెట్రోల్ బంక్ సమీపంలోని గుట్టపై విశ్రమిస్తుండ గా, ఆవేశంతో శర్వణ్ కుమార్ అతనిపై కాంక్రీట్ రాయితో దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచాడు. తీవ్ర రక్తస్రావం కారణంగా మునిరాజును స్థానికులు ఎన్టీఆర్ హాస్పిటల్ తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం కేజీహెచ్ కి తరలించగా, జూన్ 9న మునిరాజు మరణించాడుకశింకోట పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. అప్పటి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావు దర్యాప్తు పూర్తిచేసి అభియోగపత్రం దాఖలు చేశారన్నారు10వ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు వాదనల అనంతరం న్యాయమూర్తి నందనవనం శ్రీ విద్య నిందితుడికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్పి తుహిన్ సిన్హా చెప్పారు.ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గ్రంధి శ్రీనివాసరావు వాదనలు సమర్థించగా, కోర్టు తీర్పును ప్రకటించింది. జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ అప్పటి దర్యాప్తు అధికారి అనకాపల్లి రూరల్ సీఐ జి.రామచంద్రరావుని వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రంధి శ్రీనివాసరావుని కేసు విచారణలో భాగమైన పోలీసు సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని అభినందించారు

## డల్లాస్‌లో విశాఖ జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ గారికి ఘన సన్మానం

డల్లాస్, ఏప్రిల్ 7, 2025: డల్లాస్ జనసైన్యం ఆధ్వర్యంలో "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం విజయవంతండల్లాస్ జనసైన్యం ఆధ్వర్యంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ చెన్నుబోయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ గారి సన్మాన కార్యక్రమం "ది మెరిడియన్" వేదికలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆదివారం సాయంత్రం 7 గంటల నుండి జరిగిన ఈ "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమానికి ఎన్డీఏ మిత్రపక్షాలైన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసేన వీరమహిళలు, ప్రవాసాంధ్రులు భారీగా హాజరయ్యారు.

రాష్ట్ర అభివృద్ధిపై వంశీ గారి స్పష్టత

విశాఖ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ప్రధాని నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో పయనిస్తోందన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తోందని, ప్రజలు గత ఐదేళ్ల అరాచక పాలన నుండి విముక్తి పొందారని చెప్పారు.

విశాఖపట్నంయపారిశ్రామిక ప్రగతికి కేంద్ర బిందువు

విశాఖపట్నం విశిష్టతను వర్ణించిన ఎమ్మెల్యే గారు, పారిశ్రామిక రంగంలో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోందని, పెట్టుబడుల కోసం ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించాలని కోరారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో



పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి విభాగంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఆయన వివరిం చారు. ప్రశ్నోత్తర సమయంలో కార్యక్రమంలో పాల్గొన్న చురుకైన జనసైనికులు ఎమ్మెల్యే వంశీ గారితో ప్రత్యక్షంగా సంభాషించి, పలు విషయాలపై ప్రశ్నలు అడిగి, సమాధానాలు పొందారు. ఈ సందర్భం వారు రాష్ట్రం అభివృద్ధిపై గల అవగాహనను పెంచుకునే విధంగా సాగింది.

పెమ్మసాని చంద్రశేఖర్‌తో మర్యాద పూర్వక సమావేశం

కార్యక్రమానంతరం వంశీ గారు కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం స్నేహపూరితంగా జరిగినదని సమాచారం.

డల్లాస్ జనసైన్యం టీమ్‌కు ప్రత్యేక అభినందనలు

ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన డల్లాస్ జనసైన్యం సభ్యులు, వాలంటీర్లు, మరియు ప్రతి ఒక్కరికీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



### కేంద్ర మంత్రి రామ్మోహన్ దృష్టికి పట్టణ సమస్యలు..

- పట్టణ అభివృద్ధికి సహకరించండి.
- ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు.

నరసన్నపేట ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ : నరసన్నపేట టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు ఆధ్వర్యంలో వార్డు సభ్యుల బృందం బోయిన సతీష్, బతకల సంతోషి, పట్టణ ప్రముఖులు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణంలోని పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన వార్డు సభ్యులు, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి నరసన్నపేట పట్టణ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని సమస్యలన్నీ పరిష్కరిస్తామని, మోడల్ పట్టణంగా అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకరిస్తామని హామీ ఇచ్చారు. నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నరసన్నపేట ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీ నిధులు కేటాయించి పలు అభివృద్ధి పథకాలు కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బుచ్చియ్యపేట లో టు వీలర్ వాహనాల దొంగలు అరెస్టు

### - వారి నుండి 9 బైకులు స్వాధీనం



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్ :- ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో బుచ్చయ్యపేట పోలీసులు ముగ్గురు యువకుల్ని అరెస్టు చేశారు. అనకాపల్లి జిల్లా డిఎస్పి ఎం.శ్రావణి ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో వెల్లడించారు. విజయరామరాజుపేట కు చెందిన ముగ్గురు వ్యక్తులు నెంబర్ ప్లేట్లు లేకుండా రెండు బైకులపై బుచ్చయ్యపేట నుండి రాజాం వైపు వెళుతుండగా కందిపూడి జంక్షన్లో వీరిని బుచ్చియ్యపేట పోలీసులు నిలిపి విచారించారు.ఎస్సై ఏ శ్రీనివాసరావు నిందితులను బైకుల డాక్యుమెంట్లు అడగగా అనుమానాస్పదంగా తడబడుతూ పారిపోయేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు చుట్టుముట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి మధ్యవర్తుల ద్వారా విచారణ చేయగా వారు బైకులు దొంగతనం చేస్తున్నట్లు నిర్ధారించారన్నారు. వారి నుండి ఉమ్మడి విశాఖ జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన 9 టూ వీలర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బుచ్చియ్యపేట, చోడవరం, దువ్వాడ, వైజాగ్ ఫోర్త్ టౌన్, కంచరపాలెం, అనకాపల్లి లో ఒక్కో బైక్, మల్కాపురం పిఎస్ పరిధిలో మూడు బైకులు వీరు దొంగతనాలకు పాల్పడినట్లు నిర్ధారించామన్నారు. సదరు వాహనాలను ఆయా పోలీస్ స్టేషన్లకు పంపిస్తామన్నారు. వీరు కొంతకాలంగా బైకులు దొంగతనం చేస్తూ తమ చెడు వ్యసనాలకు వాటిని అమ్ముకుంటున్నారని తమ విచారణలో తేలింది అన్నారు. సమర్థవంతంగా విచారణ చేసిన బుచ్చియ్యపేట ఎస్సై ఏ శ్రీనివాసరావును, సిబ్బందిని డిఎస్పి అభినందించారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచుతామన్నారు. ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామచంద్రుల పట్టాభిషేక మహోత్సవం..



నరసన్నపేట ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:

నరసన్నపేట మేజర్ గ్రామ పంచాయతి కార్యాలయం ఆవరణలో గాంధి కళా మండపం నందు' శ్రీ రామ పట్టాభిషేకం ' ఘనంగా నిర్వహించారు. స్థానిక బంగారం వ్యాపారి నారాయణ శెట్టి శ్రీ రామచంద్రుడు దంపతులచే రామమందిరం పంతులు సూరిబాబు మరియు వారి రుత్విక బృందం చే చాలా ఘనంగా ఈ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు కోలాట బృందాల ప్రదర్శన, నృత్య కళాకారిణిల ప్రదర్శన అలాగే గాన కళాకారుల ప్రదర్శన కనులకు చెవులకు ఇంపును కలిగించాయి

## ఉపాధి హామీ వేతన దారుల వెతలు...



జలుమూరు ఏప్రిల్ 7 మేజర్ న్యూస్ : జలుమూరు మండలం తిమడాం గ్రామంలో ఉపాధి హామీ వేతనదారులు హాజరు నమోదు కాక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం పని ముగించిన సమయానికి హాజరు నమోదు కావడంలో సాంకేతిక లోపం వల్ల ఫోటోలు సరిగ్గా పడకపోవడం జరిగిందని స్థానిక వేతన దారులు తెలియజేశారు. వేసవి తీవ్రత దృశ్య అధిక వేడి కలిగిన సమయంలో ఇటువంటి సమస్య ఉత్తమం కావడం వేతనదారులకు వ్యధ కలిగించింది. స్త్రీలు పురుషులు ఎండలో అధిక సమయం వేచి చూడవలసి వచ్చింది. అధికారులు ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వేతనదారుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## రామాలయం పునఃప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు ,సాయిరాజ్ దంపతులు



కంచిలి ఏప్రిల్ 07 (మేజర్ న్యూస్)

ఈదుపురం గ్రామంలో సీతారామలక్ష్మణుల ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు,సాయి రాజ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి యాగశాలో పూజలు పూజలు చేసి, అనంతరం అన్నప్రాసదశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ మాజీ పి.ఎ.సీ.ఎస్ నర్తు నరేంద్ర యాదవ్. వైసీపీ ఇచ్చాపురం నియోజకవర్గం యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, కాళ్ళ సత్యం, రెడ్డి బచ్చు జగన్, శ్రీను, యుగంధర్ ,సూకర్య రెడ్డి, రాజా రెడ్డి, ప్రియా రత్నాల వెంకరమణ, బోనమాలి బెహరా తదితరులు పాల్గొన్నారు

# ఈదుపురంలో సీతారామ లక్ష్మణ ఆలయం ప్రతిష్ట

కంచిలి ఏప్రిల్ 07 (మేజె న్యూస్)

ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో మూడు రోజుల నుంచి జరుగు ప్రతిష్ట కార్యక్రమంలో తే 6/4/2025 దీ ఆదివారం ఉదయం 11.45 నిమిషములకు శ్రీరామచంద్రుడు, సీతామాత,లక్ష్మణమూర్తి, అంజనీపుత్ర హనుమాన్. జయ విజయ, గరుడాల్వార్, గణపతి విగ్రహాలకు వివిధ అధివాసాలు, అభిషేకాలు పూర్తిచేసి పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ దాతలు శ్రీమతి కేతిరెడ్డి లక్ష్మీ లత, వేనియర్ దంపతులు మరియు యాగం గావించడానికి కంకణ బద్దులైన 5 జంటల దంపతుల తో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనార్థం సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లను ప్రదర్శించగా భక్తులు వేలాదిగా దర్శించుకున్నారు. అంతకు ముందు వేకువఝామునే యాగశాల యాగక్రతువును రత్విక్కులు ప్రారంభించారు. వాస్తుపురుషుని ధ్యానించి ఉపశాంతులు జరిపించారు.మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ ప్రసాద స్వీకారంలో వేలాది మంది పాల్గొన్నారు. స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీరా నవమి వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈనాటి కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా" బెందాళం అశోక్, ఇచ్ఛాపురం ఎంపిపి బోర పుష్ప, మాజీ ఎంపిపి కారింగి మోహనరావు, సోంపేట జడ్.పి టి.సి ప్రతినిధి, పలాస పురం సర్పంచ్ తడక జోగారావు. వేలాది భక్తులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




కశింకోట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: కశింకోట మండలం తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించబడినది. ఈ కార్యక్రమం నందు డా.ఏ.మనీషా ప్రధాన వైద్యాధికారి 2025 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు-ఆశాజనకమైన భవిష్యత్తులు గూర్చి మరియు మనం నివారించదగిన తల్లి మరియు నవజాత శిశు మరణాలు అరికడదామని అలాగే ఆరోగ్య బోధకుడు ఎం.ఎస్.వి.ప్రసాద్ ప్రపంచంలో ప్రతీ 7 సెకన్ల కు తల్లి లేక శిశువు ప్రసవ సమయంలో మరణిస్తున్నారని జరగకుండా 2030 వ సంవత్సరంనకల్లా అరికట్టుటకు ప్రభుత్వం కృషిచేస్తుందని, అలాగే మహిళలకు దీర్ఘ కాలిక ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రయత్నాలు వేగవంతం చేద్దామని బోధించారు.అలాగే ఆరోగ్య సంరక్షణ కోసం అందుబాటులో ఉన్న చికిత్స వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి తర్వాత ఏ.వి. సుబ్బారావు ఆరోగ్య విస్తరణధికారి ప్రజలకు వైద్య సేవలు, అందించే చికిత్సలు గూర్చి మరియు ప్రజలందరి సమిష్టి భాగస్వామ్యంతో అందరికి లభ్యమయ్యే ఉచిత ఆరోగ్యం సేవలు గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏ. ఎన్. ఎం లు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటన

దుంబ్రిగూడ:అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా దుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో శ్రీ పవన్ కళ్యాణ్ శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు శ్రీ సుందరప్ప విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, శ్రీమతి పసుపులేటి ఉషాకిరణ్, శ్రీ బోడపాటి శివదత్, శ్రీమతి భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు.



# ఆంధ్రాలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ నెలకొల్పండి

## -ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు



ఆమదాలవలస, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్

శాసనసభ పియుసి కమిటీ ఛైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా టెక్సాస్ నగరంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ లో సెంటర్ ఫర్ అగ్రెన్ అండ్ ఎడాప్టివ్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థను పరిశీలించారు. ఈ సంస్థలో మోడల్ ఆఫ్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ వివిధ విభాగాల్లో జరుగుతున్న రీసెర్చ్, ఇన్నోవేషన్ విభాగాలను అక్కడ ఎన్నారై లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ అమెరికా విద్యా వ్యవస్థలో ఉన్న టెక్నాలజీని, తయారీ రంగంలో ఉన్న టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్ లో అప్డేట్ చేయాలని అమెరికాలో స్థిరపడ్డ తెలుగువారికి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అమెరికా టెక్నాలజీని రాష్ట్రంలో నెలకొల్పడం వలన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దీనికోసం ఎన్ ఆర్ ఐ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## చార్టెడ్ అకౌంటెంట్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట ఏప్రిల్ ) సోమవారం విశాఖపట్నంలో గల అక్కయ్యపాలెంలో ఎల్.కోట మండల మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు కుమారుడు కరెడ్ల వెంకట సుధీర్ నూతనంగా ఏర్పాటుచేసిన చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫీను ఎమ్మెల్యే కోళ్ల లలిత ప్ర ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోళ్ల లలిత కుమారి తో పాటు ముఖ్య అతిధిగా విశాఖ నార్త్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు గ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్.తదితరులు పాల్గొని వెంకట సుధీర్ అభివృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు యూవత ఉపాధి అవకాశాలను అందించే వృత్తి విద్యలను నేర్చుకుంటే ఎవరో ఎదో చేస్తారు అని ఎదురు చూడకుండా తమ కాళ్ళ మీద



తాము స్వయం కృషితో నిలబడతారని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ ముఖ్య నాయకులూ పాల్గొన్నారు

# విఆర్ఎ లను ప్రభుత్వం ఆదుకోవాలి



చీపురుపల్లి ఏప్రిల్ 7 మేజర్ న్యూస్: చాలీ చాలని జీతంతో ఇబ్బందులు పడుతున్న విఆర్ఎ లను ప్రభుత్వం ఆదుకోవాలి కోరుతూ మండలంలోని విఆర్ఎ లు తహశీల్దార్ ఎన్ రాజారావు కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఏళ్ల తరబడి విఆర్ఎ సేవలు అందించే వారికి పదోన్నతులు కల్పించాలని, జీతాలు పెంచాలని, జీతంతో పాటు డీఏ కలిపి ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న విఆర్ఎ లను రెగ్యులర్ చెయ్యాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చినవారిలో బి అనురాధ, దాడి సూర్యనారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు అందక పారిశుద్ధ్య కార్మికులు కాళీ ప్లేట్లతో మండల పరిషత్ ఎదుట ఆందోళన




బుచ్చయ్యపేట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:- మండలంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్క పంచాయతీలో 3 నుండి 13 నెలలు జీతాలు అందక ఆకలితో అలమటిస్తున్నామని ఎంపీడీవో ఆఫీస్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కాళీ ప్లేట్లతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. మండలంలో ని 35 పంచాయతీ ల నుండి కార్మికులు హాజరై జీత బకాయిలు వెంటనే చెల్లించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కోశాధికారి వి. వి. శ్రీనివాసరావు, మండల నాయకులు ఎస్. వి. నాయుడు లు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు చేస్తున్న కార్మికులకు 3 నుండి 13 నెలలు జీతాలు ఇవ్వకపోతే ఏమి తిని బ్రతకాలని నిలదీశారు. అరకొర జీతాలతో వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం సకాలంలో జీతాలు కూడా ఇవ్వక పోవడం దుర్మార్గం అన్నారు. విజయరామరాజు పేట 3 నెలలు, తురకలపూడి 13 నెలలు, బుచ్చయ్య పేట 6 నెలలు, రాజాం 13 నెలలు, బంగారు మెట్ట 4 నెలలు ఇలా అన్ని పంచాయతీ ల్లో 3 నుండి 13 నెలలు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. పంచాయతీ ల్లో టెండర్ విధానం రద్దు చేసి జి. ఓ. ప్రకారం 10 వేలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు, ఈ ఎస్ ఐ, పి. ఎఫ్. యూనిఫామ్, ప్రమాద బీమా, నూనె, మాస్కులు, గ్లవుజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాంబశివరావు, కార్మికులు ఒలమేరక ఏసు, బెల్లంకి నూకరాజు, బొర్రా అమ్మాజీ, ఈతలపాక శ్రీను, మరియమ్మ, ఎలుసూరి కొండబాబు, జి. ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. మండుటెండలో సైతం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుపాంలో రోడ్డు విస్తరణ పనులతో ప్రజలకు ఇబ్బందులు.



గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్). కురుపాం రోడ్డు విస్తరణ పనులు, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో కురుపాం మండల కేంద్రంలో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందించారు. కెమెరాకు గ్రామస్తులు కలెక్టర్కు విన్నవించుకున్న నేపథ్యంలో కలెక్టర్ స్పందించి కురుపాంలో రోడ్డు విస్తరణ పనులు డ్రైనేజీ పనులను తక్షణమే చేపట్టాలని సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ వెంటనే డ్రైన్ పనులు, రోడ్ విస్తరణ పనులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంకు కురుపాం అందవరపు వెంకటరమణ,మోనంగి పృధ్వీరాజ్, గొల్ల, స్వరాజ్యరావు, జామి ప్రభ, మోనంగి వెంకటరమణ, గోటారి రాజు, రాజబాబు, ఇతర మెయిన్ రోడ్డు వాసులు పాల్గొన్నారు.

## 2025- ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఛైర్మన్ గా మాజీ మంత్రి రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు:

:ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్



బొబ్బిలి ఏప్రిల్ 07: మేజర్ న్యూస్:ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సోమవారం మాజీ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, లిరావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. త్వరలో జరగనున్న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్- 20 25. నిర్వహణ బాధ్యతలను ఛైర్మన్ హెూదాలో సుజయ్ కృష్ణ రంగా రావు చేపట్టనున్నారు.ఈ మేరకు 2025 ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఛైర్మన్ గా ఎన్నికైన సుజయ్ కృష్ణ రంగారావు కి క్రికెట్ సంఘాలు, అభి మానులు అభినందనలు తెలియజేశారు.అలాగే ఆంధ్ర క్రికెట్ సం ఘానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని బొబ్బిలి ప్రజలు, కూట మి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు కోరారు.

## నేడు, రేపు పలు గ్రామాల్లో ఆధార్ క్యాంపు- గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి:

ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలిరూరల్, ఏప్రిల్ 07: మేజర్ న్యూస్:మండలంలోని పలు గ్రామాల్లో ఆధార్ క్యాంపు ఆయా సచివాలయం వద్దనిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8,9 తేదిలలో ఆధార్ క్యాంపు కార్యక్రమం జగన్నాధపురం,ఎం. బూర్జ వలస నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అలాగే 10,11 తేదీలలో కలవరాయి, పెంట గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా పంచాయతీ కార్యదర్శుల కు తెలియజేయడం జరిగిందని తెలిపారు.ఆయా అంగన్వాడీ, పాఠశాల లో పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దివ్యాంగ విద్యార్థులకు అనురాగ్ సంస్థ ఉపకార వేతనం



**బాడంగి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** బాడంగి జడ్పీ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యా ర్థులకు ఈ పాఠశాలలో దివ్యాంగులకు అందుతున్న సేవలను గుర్తించి హైదరా బాద్ లో గల అనురాగ్ ప్రత్యేక పాఠశాల డైరెక్టర్ డా.రామ్ ఉపకారవేతనం రూపంలో 10వేల రూపాయల చెక్కులను 10 మంది విద్యార్థులకు సంస్థ ప్రతినిధి మను.మనోజ్,హెచ్.ఎం దత్తి సత్యన్నారాయణ,చేతుల మీదుగా సోమవారం అందజేశారు ఈ సందర్బంగా హెచ్.ఎం మాట్లాడుతూ మా పాఠశాలలో దివ్యాంగులకు ప్రత్యేక ఉపాద్యాయుడు కొల్లి ఈశ్వరరావు అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వ,ప్రవేటు,స్వచ్ఛంద సంస్థలు,వ్యక్తులు దివ్యాంగులకు,పాఠశాల అభివృద్ధి కనేక రకాలుగా సహాయ పడుతున్నారని అనురాగ్ సంస్థ ఉపకారావేతనం అందించటం హర్షించదగ్గ విషయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు,డాకేటి రమేష్, మోహనరావు,శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన ర్యాలీ




**కొత్తవలస. ఏప్రిల్ 7 మేజర్ న్యూస్:** ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేట లో వైద్యాధికారి డా " గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది, డా " బి. ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు తో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు వైద్యాధికారి డా " గోపాల కృష్ణ తెలిపారు. "ఆరోగ్య కరమైన ప్రారంభం - ఆశాజానక భవిష్యత్ "2025 థీమ్ తో ర్యాలీ నిర్వహించారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టికహారం, మంచి అలవాట్లు, మంచి నిద్ర, యోగ, వ్యాయామం వంటి లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపారు.మానసిక ఒత్తిడి కి లోను కాకుండా శరీరకంగా, మానసికంగా, సామజికంగా జీవించడమే మంచి ఆరోగ్యం అని తెలిపారు. ఆరోగ్యమే - మహా భాగ్యం,ఆరోగ్యం గొప్ప బహుమతి - సంతృప్తి మంచి సంపద అని,బాగా నిద్రించు - బాగా జీవించు అని,మంచి పౌష్టి కహారం తీసుకోండి - ఆరోగ్యంగా జీవించండి అని నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, ఫార్మసిస్ట్ ఆశ జ్యోతి, యు. డి. సి. సురేష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, స్టాఫ్ నర్స్ రోజా,, దీప, ఎల్. టి. సంతోష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.




# విశాఖపట్నం క్రెడాయ్ నూతన కార్యవర్గం

2025-26 సంవత్సరానికి నూతన నాయకత్వంతో శకం ప్రారంభంరియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖ సంస్థ అయిన రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఎ విశాఖపట్నం చాప్టర్ తన 2025%-%26 కాలానికి కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. ఈ నూతన కమిటీ నగర అభివృద్ధికి దోహదపడేలా, విస్తృత దృష్టితో చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది.ఈ సందర్భంగా శ్రీ వి. ధర్మేందర్ ఛైర్మన్‌గా, శ్రీ ఇ. అశోక్ కుమార్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా శ్రీ వి. శ్రీనుకు బాధ్యతలు అప్పగించారు.

కమిటీ కీలక స్థానాల్లో:

ఉపాధ్యక్షులు: శ్రీ పి. నరసింహారావు, శ్రీ కె.వి.ఆర్. రాజు (రమేష్), శ్రీ జి. కార్తీకజాయింట్ సెక్రటరీలు: చ. గోవింద రాజు, ఎన్. శ్రీనివాస్ రావు, ఎం. కృష్ణ మోహన్ రావుకోశాధికారి: శ్రీ కంచెటి శ్రీనివాస్ రావుకార్యనిర్వాహక బోర్డు సభ్యులుగా శ్రీ గణపతిరాజు రాజేష్శ్రీ కిరణ్ కుమార్ రాజ శ్రీ కె. సత్యనారాయణశ్రీ ఎస్.ఎస్. నాగరాజు శ్రీ ఎం. రంగనాథం నియమితులయ్యారు. క్రెడాయ్‌లో యువత మరియు మహిళల పాత్రను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. యూత్ వింగ్ కో-ఆర్డినేటర్: శ్రీ పవన్ సంఠ యూత్ వింగ్ సెక్రటరీ: శ్రీ ఎన్. భరణిధంమహిళా వింగ్ కో-ఆర్డినేటర్: శ్రీమతి చి. భారతి మహిళా యూత్ వింగ్ సెక్రటరీ: శ్రీమతి ప్రణతి రెడిఈ నూతన నాయకత్వం, నగర రియల్ ఎస్టేట్ రంగంలో పురోగతికి దోహదపడేలా వినూత్న మార్గాలను అన్వేషిస్తూ, స్థిరమైన అభివృద్ధికి మౌలిక సౌకర్యాలను సమకూర్చేందుకు కృషి చేయనుంది. క్రెడాయ్ విశాఖపట్నం ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగానికి కీలకంగా నిలుస్తుండగా, ఈ కొత్త కమిటీ ఆ స్థాయిని మరింతగా పెంచే దిశగా అడుగులు వేస్తోంది

## 19 అర్జీలు స్వీకరించిన ఆర్డీవో.



టెక్కలి మేజర్ న్యూస్:07

ప్రజా పరిష్కార వేదికలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరిష్కార వేదికలో 19 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ 13, విద్యాశాఖ 02, పంచాయతీ రాజ్ 02, సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు 02, తదుతరి శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. అనంతరం ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులతో సమీక్షించారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు తెలిపి వెంటనే పరిశీలించి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

## కేపీ అగ్రహారంలో ఉపాధి పనులు ప్రారంభం



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్: ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కేపీ అగ్రహారం పెద్ద చెరువులో ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా కూలీలు తెల్లవారుజాము నుండే పని ప్రదేశానికి చేరుకోవాలన్నారు. కూలీలకు వేసవి అలవెన్సులు,నీడ, త్రాగునీరు సదుపాయాలు కల్పించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. నిర్దేశిత వేతనం అందేలా పనులు కల్పించాలన్నారు. ముఖ్యంగా సకాలంలో వేతనాలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీల ఫారం అధ్యక్షుడు దేవర అప్పారావు, స్థానిక కూటమి నేతలు, వైసిపి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు సకాలంలో పారదర్శకంగా పూర్తి



**బాడంగి, ఏప్రిల్ 7, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మండలంలో చేపడుతున్న టువంటి ఉపాధి హామీ పథకం పనులు నాణ్య తలో రాజీ పడకుండా సకాలంలో పారదర్శకంగా పూర్తి చేయాలి అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఆయన కార్యాలయంలో మండలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సాంకేతిక సహాయకులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు తో ఉపాధి హామీ పథకం పనులపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన వారి వారి విధులని అప్పగిస్తూ వారు రోజువారీ చేయాల్సిన పనులను ఎండార్స్ చేయటం జరిగింది. అలాగే ఎక్కడ ఎలాంటి పొర పాట్లు కి రాజీ పడకుండా జాగ్రత్తగా పని చేయాలని సూచించారు.

## వీఆర్ఎల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

**రామభద్రపురం, ఏప్రిల్ 7(మేజర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వీఆర్ఎల సమస్యలు పరిష్కరించ కుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతా మని సీఐటీయు జిల్లా అధ్య క్షులు పి.శం కరరావు హెచ్చరించారు. మం డల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం వీఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెచ్ఎటీ గిరిధర్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నెలకు రూ.10వేల 500ల జీతంతోనే వీఆర్ఎలు పనిచేస్తున్నారని, చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఎలకు నెలకు రూ.26వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విఆర్ఎలకు నైటి డ్యూటీలు రద్దుచేయాలని, ప్రమోషన్లు కల్పించాలని, వీఆర్ఎ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘ మండల అధ్యక్షుడు మారయ్య, రాజారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బంటుపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఆనందపురం ఏప్రిల్ 7మేజర్ న్యూస్

5 వేలు మంది భక్తులుకు అన్నదాన కార్యక్రమం ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించి సుమారు 5 వేలు మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారుప్రతి సంవత్సరం ఇక్కడ మూడు రోజులపాటు శ్రీరామనవమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయి .

ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు మీసాల.వెంకటరావు చొరవతో ఆలయాన్ని నిర్మించినట్లు గ్రామ ప్రజలు చెప్తుంటారు. అలాగే ఆలయం వద్ద ఏర్పాటుచేసిన తీర్థం కు సుదూరు ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి, స్వామివారి ని దర్శనం చేసుకుంటారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.